Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 304 పేజీలు 8 వెల : 5 శనివారం 05 ఏప్రిల్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని నిజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

టారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## దేవుడు భూములు దోచుకుంటే శిక్ష తప్పదు

**వక్ఫ్ బిల్లు ఆమోదంతో ఆస్తుల పరిరక్షణ, జవాబుదారీతనం : పవాన్‌కళ్యాణ్**

**అమరావతి:** తాను 2008-2009 చట్టం చెప్పినట్లుగా, దేవుని ఆస్తి దోచుకోవడం కేవలం దేశ ద్రోహం కంటే ఎక్కువని.. ఇది దేవుడికి ద్రోహమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంటు ఉభయ సభల ద్వారా ఆమోదం పొందడం కేవలం పార్లమెంటరీ విజయం కంటే ఎక్కువ ప్రతిబింబిస్తోందని ఇది న్యాయం, పారదర్శకత, జవాబుదారీతనం వైపు ఒక చారిత్రాత్మక అడుగు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వక్ఫ్ సవరణ బిల్లును చట్టవిరుద్ధమైనదిగా పేర్కొన్న ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లులో ముస్లిమేతరుల ప్రమేయం ఎంత మాత్రం లేదని స్పష్టం చేశారు. ముస్లింల హక్కులను హరిస్తామన్న ప్రతిపక్షాల ఆరోపణలనూ ఖండించారు. ముస్లింల్లోని అన్ని తెగల వారి హక్కులను పరిరక్షించేందుకే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ బిల్లుతో వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. "బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేముందు మేం రాష్ట్ర ప్రభుత్వాలు, మైనారిటీ కమిషన్లు, వక్ఫ్ బోర్డులతో సంప్రదింపులు జరిపాం. బిల్లు పరిశీలనకు జేపీసీని ఏర్పాటు చేశాం. సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఈ బిల్లును ఆమోదించింది" అని రిజిజు చెప్పారు. ప్రస్తుతం దేశంలో 8.72 లక్షల వక్ఫ్ ఆస్తు లు ఉన్నాయన్నారు. 2006లో 4.9 లక్షల వక్ఫ్ ఆస్తు ల ద్వారా రూ.12 వేల కోట్ల ఆదాయం వస్తుందని సచార్ కమిటీ అంచనా వేసిందని, అంటే ప్రస్తుతం ఆయా ఆస్తుల ద్వారా ఎంత ఆదాయం వస్తుందో ఊహించుకోవచ్చని తెలిపారు.

# 10రోజుల్లో 10వేల ఉద్యోగాలు ఇవ్వవచ్చు..

**అమరావతి:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది కావస్తోంది. తాము అధికారంలోకి వస్తే..నిరుద్యోగులకు భారీగా ఉపాధి కల్పిస్తామని, రాష్ట్రానికి భారీగా పరిశ్రమలను తెస్తామని, తద్వారా..యువతకు భారీగా ఉపాధి కలుగుతుందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 'టిడిపి' అధినేత 'నారాచంద్ర బాబునాయుడు' ఆయన తనయుడు 'లోకేష్'లు ఒకటే ఊదరగొట్టారు. అప్పట్లో వారి మాటలను నిరుద్యోగ యువత బాగానే నమ్మారు. వారు చెప్పినంత కాకపోయినా..ఎన్నోకొన్ని ఉద్యోగాలు ఇస్తారని వారు ఆశపడ్డారు. అయితే..అధికారం లోకి వచ్చి ఏడాది కావస్తున్నా.. ఇంత వరకూ ఎటువంటి ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం భర్తీ చేయలేదు. ఎన్నికల హామీ అయిన 'మెగా డిఎస్సీ' ఇంత వరకూ ముందుకు కదలలేదు ..ఇదుగో. .అదుగో అంటూ..కాలక్షేపం జరుగుతుందన్న అనుమానాలు నిరుద్యోగుల్లో వ్యక్తం అవుతున్నా యి. వీళ్లూ 'జగన్' వలే తమను మోసం చేస్తారా...? అంటూ వారు ఆరాలు తీస్తున్నారు. అయితే..నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి ముఖ్యమంత్రి 'చంద్రబాబు', ఆయన తనయుడు 'లోకేష్'లు తీవ్రంగా యత్నిస్తున్నారు. రాష్ట్రానికి భారీ పరిశ్రమలు తేవడానికి వారు బాగా కృషి చేస్తున్నారు. అయితే..వారి కృషి ఫలించి..ఉద్యోగాలు వచ్చే వరకు మరింత సమయం పడుతుంది. అందాకా నిరుద్యోగులు ఆగే అవకాశం లేదు. ఇప్పటికిప్పుడు ప్రభుత్వం కూడా భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశమే లేదు. అయితే..ఈ లోగా ప్రభుత్వ పరిధిలో వివిధ కార్పొరేషన్లలో ఉన్న దాదాపు 10వేల ఉద్యోగాలను భర్తీ చేస్తే బాగుంటుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ప్రభుత్వ పెద్దలు దీనిపై దృష్టి పెట్టడం లేదు.



**ఏడాది వృధా...!?**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న వివిధ కార్పొరేషన్లలో ఉన్న అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగాలను భర్తీ చేయలేదు. వివిధ స్థాయిల్లో దాదాపు 10వేలు ఉద్యోగాలు ఉన్నాయి. వీటిలో ముఖ్యంగా 'స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్'లో 2వేల ఉద్యోగాలు, ఈ%-%ప్రగతిలో 1500 నుంచి 2000 వేల ఉద్యోగాలు, డిజిటల్ కార్పొరేషన్‌లో 2వేల ఉద్యోగాలు, ఏపీ ఫైబర్ నెట్‌లో 3వేల ఉద్యోగాలు 1100 కాల్ సెంటర్‌లో 2వేల ఉద్యోగాలు ఉన్నాయి. ఇవి కాకుండా ఇంకా చిన్నా చితకా కార్పొరేషన్లలో మరో 5వేల ఉద్యోగాలు ఉన్నాయి. వీటిలో గతంలో వైకాపా హయంలో పనిచేసిన వారే పనిచేస్తున్నారు. వీరంతా అక్రమమార్గాల్లో నియమించినందున వారిని తొలగించి..అర్హులైన వారికి ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే వీరందరినీ భర్తీ చేయవచ్చు. అయితే ఎందుకో కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టడం లేదు. ఎన్నికలకు ముందు 'టిడిపి' కోసం ఎందరో యువకులు పనిచేశారు. వీరిలో అర్హులైన వారిని ఆయా సంస్థల్లో నియమించవచ్చు. దీనిపై ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. అయితే..అటు ప్రభుత్వ పెద్దలు కానీ, ఇటు 'లోకేష్' కానీ..దీనిపై దృష్టి పెట్టడం లేదు.

**కార్యకర్తల ఆత్మహత్యలు...!**

నిజంగా కార్యకర్తలను, పార్టీ కోసం పనిచేసిన వారిని ఆదుకోవాలంటే..ఇక్కడ చాలా మందికి 'లోకేష్' ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంది. ఇటీవల కాలంలో కొందరు 'టిడిపి' కార్యకర్తలు ఆర్థిక ఇబ్బందులతో 'ఆత్మహత్య'లు చేసుకుంటు న్నారు. ఇటువంటి వారికి..వీటిలో అవకాశం కల్పిస్తే..వారికి ఆర్థికంగా వెలుసుబాటు ఉంటుంది. పార్టీ కోసం తమ ఆస్తులు అమ్ముకుని పనిచేసిన యువకులను ఇప్పుడైనా ఆదుకోవాలి. వారు చనిపోయిన తరువాత వారి కోసం ఎన్ని ట్వీట్లు పెట్టినా..ఎన్ని సంతాప సందేశాలు పంపినా..వారి కుటుంబాలకు ఒరిగేదేమీ ఉండదు. 'టిడిపి' గెలిస్తే..తమకు ఉజ్వలభవిష్యత్తు ఉంటుందని భావించిన వారు ఇప్పుడు నిర్వేదానికి గురవుతున్నారు. ఆత్మాభిమానాన్ని చంపుకోలేక. .తమ ప్రాణాలనే తీసుకుంటున్నారు. పార్టీ కార్యకర్తలను కాపాడుకుం టామని చెబుతోన్న 'లోకేష్' ఈ ఉద్యోగాలను 10 రోజుల్లో భర్తీ చేసి అటువంటి వారిలో ఆత్మస్థైర్యం నింపే అవకాశం ఉంది. కానీ..ఆయన ఆదిశగా ఆలోచిస్తున్నట్లు లేదు. ఆయన చుట్టూ ఉండే కోటరీ కూడా..ఆయనకు ఈ విషయం గురించి చెప్పడం లేదేమో...?

కార్యకర్తల్లో పార్టీపై విశ్వాసం నెలకొనాలంటే.. ఇటువంటి చర్యలు ఇప్పటికైనా తీసుకోవాలి.



## ఏపీ సచివాలయంలో అగ్ని ప్రమాదం

కుట్ర కోణం ఏమైనా ఉందా అనే కోణం పోలీసులు దర్యాప్తు



## ఏపీలో స్లాట్ బుకింగ్‌కు కొత్త విధానం

వినియోగదారులు క్యూ

## సొంత వివాదాలకంటే ప్రజా సమస్యలపై ఎక్కువ దృష్టి

**ఆస్తుల విషయాలకు ఇచ్చిన కవరేజీ.. ప్రజా సమస్యలపై ఎందుకివ్వడం లేదు**

**మోదీ ఏపీకి వస్తే కచ్చితంగా ప్రశ్నిస్తాం : వైఎస్ షర్మిల**



అమరావతి: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా జగన్ కంటే ఎక్కువగా ప్రజా సమస్యలపై స్పందిస్తానని కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిల అన్నారు. విజయవాడలో షర్మిల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి పవర్ షేర్ల విషయంలో జగన్, షర్మిల మధ్య వివాదంపై మీడియా ప్రతినిధులు ఆమెను ప్రశ్నించారు. అయితే మీడియా ప్రతినిధుల తీరుపై షర్మిల అసహనం వ్యక్తం చేశారు. తాను ప్రజా సమస్యలపై మాట్లాడితే దాన్ని హైలెట్ చేయడం లేదని, ఇతర అంశాల గురించి మాట్లాడినప్పుడు మాత్రం కవరేజీ ఇస్తున్నట్లు చెప్పుకొచ్చారు. జగన్‌తో తనకున్న విబేధాల గురించి మాట్లాడతానని, అంతకంటే ముందు ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన అవసరం ఉందని షర్మిల అభిప్రాయపడ్డారు. వైఎస్ జగన్ డబుల్ స్టాండర్డ్ రాజకీయాలు మరోసారి బయటపడ్డాయని విమర్శించారు . వక్ఫ్ బిల్లు అంశంలో వైసీపీ ద్వంద్వ వైఖరి ఖండిస్తున్నాని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లును

మిగతా 2లో

## కంచ గచ్చిబౌలి భూ వివాదం..

**డిప్యూటీ సీఎంకు సీఎస్ రిపోర్ట్**



హైదరాబాద్: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై డిప్యూటీ సీఎంకు సీఎస్ నివేదిక ఇచ్చారు. ఈ నెల 16 లోపు నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో పూర్తి స్థాయి నివేదికపై సమావేశంలో చర్చించారు. హెచ్‌సీయూ విద్యార్థులు, ప్రజా సంఘాలతో భేటీ తర్వాత పూర్తి స్థాయి నివేదిక రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.కాగా, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం తీవ్రస్థాయిలో స్పందించిన సంగతి తెలిసిందే.. తమ తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆ భూముల్లో చేపట్టిన అన్ని రకాల అభివృద్ధి పనులను నిలిపివేయాలంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది.చట్టాన్ని ఎలా మీ చేతుల్లోకి తీసుకుంటారంటూ ప్రశ్నించింది. కేవలం మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లను కొట్టేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టిన ధర్మాసనం.. ఇది చాలా తీవ్రమైన విషయమని, అంత అత్యవసరం ఏమొచ్చిందంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసింది.



## పాలనను నిలదీస్తే జైలుకు పంపుతారా..?

**సోషల్‌మీడియాపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు : హరీశ్‌రావు**

ప్రజా సంక్షేమం కన్నా.. రియల్‌ఎస్టేట్‌రంగంపైనే సీఎం దృష్టి సీఎం రేవంత్‌రెడ్డిని మూగజీవాలు కూడా క్షమించవు :హరీశ్‌రావు

## రైలులో బాలికకు వేధింపులు

హైదరాబాద్: నగరంలో యువతులపై వేధింపులు ఆగటం లేదు. నగరంలో కొన్ని ప్రదేశాలను చూడటానికి వచ్చిన ఓ మైనరఠ బాలికను ఓ యువకుడు అసభ్యకరంగా ప్రవర్తించడంతోపాటు వేధించి.. ఫోన్‌లో చిత్రీకరించాడు. ఈ సంఘటన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు నిందితుడిని పట్టుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ఒక్కసారిగా యువకుడు అసభ్యకరంగా ప్రవర్తించడంతో బాలిక తీవ్ర భయాందోళనకు గురైంది. హైదరాబాద్‌లో ఉన్న ప్రముఖ ప్రదేశాలను చూడటానికి ఒడిస్సా నుంచి ఓ కుటుంబం హైదరాబాద్‌కు బయలుదేరింది. రక్సెల్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలులో బాలిక కుటుంబం హైదరాబాద్‌కు పయనమైంది. ఈ క్రమంలో అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో మైనర్ బాలిక ట్రైన్‌లో వాష్ రూమ్‌కు వెళ్లింది. బాలిక ఒంటరిగా వెళ్లడాన్ని చూసిన ఓ వ్యక్తి ఆమెను ఫాలో అయ్యాడు. బాత్రూమ్‌లోనే బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. అంతటి ఆగకుండా తాను చేస్తున్న ఘోరాన్ని, బాలిక దృశ్యాలను తన మొబైల్‌లో రికార్డు చేశాడు. దుండగుడి వేధింపులతో తీవ్ర భయాందోళనకు గురైన బాలిక అక్కడి నుంచి తప్పించుకుని కుటుంబ సభ్యుల వద్దకు వచ్చి జరిగిన ఘోరాన్ని తెలియజేసింది. దీంతో వెంటనే బాలిక తండ్రి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు హైదరాబాద్ నగరంలో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. బాధితురాలిని, నిందితుడిని ఓ రహస్య ప్రదేశంలో ఉంచి పోలీసులు విచారిస్తున్నారు. అలాగే బాలికకు వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. వాష్‌రూమ్‌లోకి వెళ్లిన వెంటనే దుండగుడు లైంగిక దాడికి దిగడంతో బాలిక ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైంది. హైదరాబాద్‌లోని ప్రదేశాలను చూసేందుకు వస్తున్న బాలికపై దుండగులు ఇలాంటి దారుణానికి పాల్పడటం సంచలనంగా మారింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై రైల్వే పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.






## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

**రజతోత్సవ సభ ఏర్పాటు.. కార్యక్రమాలపై దిశానిర్దేశం**

రజతోత్సవ సభ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రూపొందించిన 'బండెనక బండి కట్టి.. గులాబీల జెండ పట్టి'పాటను కేసీఆర్ ఆవిష్కరించారు. పార్టీ అవతరణ నాటి నుంచి నేటి వరకు ప్రస్థానాన్ని గుర్తు చేసేలా పాటలు, కళారూపాలు రూపొందించాలని రసమయి బాలకిషన్‌కు కేసీఆర్ సూచించారు.

# ఏపీ సచివాలయంలో అగ్ని ప్రమాదం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున సెక్రటేరియట్‌లోని రెండో బ్లాక్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బ్యాటరీలు ఉంటే ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగింది. గుర్తించిన ఎస్పీఎఫ్ సిబ్బంది వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రెండో బ్లాక్‌లోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, హోం మంత్రి అనితల పేషీలు ఉన్నాయి. అయితే ఈ ఘటన ప్రమాద వశాత్తు జరిగిందా లేదా కుట్ర కోణం ఏమైనా ఉందా అనే కోణం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీలో స్లాట్ బుకింగ్‌కు కొత్త విధానం

అమరావతి:రిజిస్ట్రేషన్ వ్యవస్థను పరుగులు పెట్టించేందుకు ఏపీ ప్రభుత్వం ఓ సరికొత్త విధానాన్ని తీసుకొచ్చింది. రాష్ట్రంలోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం కొత్త విధానంగా స్లాట్ బుకింగ్ వ్యవస్థను మంత్రి అనగాని సత్య ప్రసాద్ ప్రారంభించారు. మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లోని ప్రధాన సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానం ద్వారా ప్రజలు ఆన్‌లైన్‌లో స్లాట్‌ను బుక్ చేసుకుని, నిర్ణీత సమయంలో కార్యాలయానికి వెళ్లి తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. ఈ కొత్త విధానం వల్ల కార్యాలయాల్లో రద్దీ తగ్గడంతో పాటు, పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. మిగిలిన కార్యాలయాల్లో కూడా త్వరలో ఈ విధానాన్ని విస్తరించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ.. నిరు పేదలకు అండగా ఉంటూ..వారికి న్యాయం చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం పనిచేస్తోందని..ఈ మేరకే ఈ కొత్త విధానాన్ని తీసుకొచ్చినట్టు ఆయన తెలిపారు. ఇలాంటి కొత్త సంస్కరణలతో రాష్ట్రంలో అవినీతికి ఆస్కారం ఉండదని మంత్రి అనగాని స్పష్టం చేశారు. ఇక మీద రిజిస్ట్రేషన్‌ల కోసం రోజులు తరబడి వేచి చూసే అవసరం లేదన్నారు. అమ్మకదారులు, కొనుగోలుదారులు, సాక్షులు.. ఇలా ఎవరికీ ఇబ్బంది లేకుండా స్లాట్ బుకింగ్ వ్యవస్థ అందుబాటులో ఉంటుందన్నారు. భూ వివాదాలు లేకుండా కొత్త సంస్కరణలు తీసుకొస్తున్నామన్నారు. అభివృద్ధి కోసమే నాలా చట్టాన్ని తీసేసి కొత్త విధానాన్ని తీసుకొచ్చామన్నారు. మంచి ఫలితాలు అందించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# పాలనను నిలదీస్తే జైలుకు పంపుతారా..?



**హైదరాబాద్:** సీఎం రేవంత్ పాలనను నిలదీసే వారిపై అక్రమ కేసులు పెడుతూ జైలుకు పంపిస్తున్నారని.. ముఖ్యంగా బీఆర్ఎస్ సోషల్‌మీడియాపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. హెచ్‌సీయూ విషయంలో ప్రభుత్వాన్ని నిలదీసినందుకు విద్యార్థులు, బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్‌పై అక్రమ కేసులు బనాయించడం సరికాదన్నారు నేడు నల్లగొండ జిల్లా, మర్తినేని గూడెం మాజీ సర్పంచ్ బండమీది రామును అక్రమంగా పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఇలా ఎంతమందిపై కేసులు పెట్టుకుంటూ వెళ్తారు రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కేసులు పెడతారా? ఇదెక్కడి ప్రజాస్వామ్యం? ఇదేం ఇందిరమ్మ రాజ్యం? అని హరీశ్‌రావు నిలదీశారు. అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. మీ బెదిరింపులకు భయపడేది లేదని మరోసారి స్పష్టం చేస్తున్నాం. రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, దివ్యాంగులకు.. ఇలా అన్ని వర్గాల ప్రజలకు మీరు ఇచ్చిన హామీలను అమలు చేయించేదాకా బిఆర్ఎస్ పార్టీ వదిలిపెట్టదు. ఎక్కడికక్కడ మిమ్మల్ని నిలదీస్తాం.

ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. ఇప్పటికైనా కక్షసాధింపు పనులు మానుకుని పాలనపై దృష్టిపెట్టాలని హితవుపలికారు.

# ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

హైదరాబాద్: హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నేతలతో మాజీ సీఎం , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశం అయ్యారు. ఎర్రవల్లిలోని తన నివాసంలో బీఆర్ఎస్ నేతలతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ రజతోత్సవ కార్యక్రమాలపై బీఆర్ఎస్ నేతలతో చర్చించారు. వరంగల్‌లో ఏర్పాటు చేయబోయే మహాసభకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయట్లేదని..హామీలు అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నేతలకు కేసీఆర్ చెప్పినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలని ఎప్పటికప్పుడూ ఎంగడుతూ..ప్రజలకు అండగా ఉండాలని బీఆర్ఎస్ నేతలకు అధినేత కేసీఆర్ తెలిపినట్టు సమాచారం.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఆదేశాలను బీఆర్ఎస్ నేతలు అధినేత కేసీఆర్‌కు దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. ఎమ్మెల్యేల అనర్హత అంశంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది.

# కంచ గచ్చిబౌలి భూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు

హైదరాబాద్: హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఎస్, రెవెన్యూ ,జీహెచ్ఎంసీ,అటవీ ,హెచ్ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్ఎండిఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు. శనివారం నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరుపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి.. మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను ఆదేశించింది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం.. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. “కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం” అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం.. అది అటవీ ప్రాంతమా? కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. “హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది.

# సొంత వివాదాలకంటే ప్రజా సమస్యలపై ఎక్కువ దృష్టి

నిన్నటి వరకూ వ్యతిరేకిస్తున్నట్లు వైసీపీ కబుర్లు చెప్పిందని.. ఎన్డీఏకు బలం ఉన్న లోక్ సభలో వ్యతిరేకించి.. కేంద్రానికి కీలకమైన రాజ్యసభలో మాత్రం అనుకూలంగా ఓటేసిందని మండిపడ్డారు. జగన్ సూచనలతోనే రాజ్యసభలో ఆ పార్టీ ఎంపీలు వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఓటింగ్ తర్వాత విప్ జారీతో వైసీపీ డ్రామా ఆడిందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాని మోదీ మళ్లీ వచ్చి మట్టి, నీరు ఇచ్చి వెళ్లిపోతారా?. ప్రధాని మోదీ మమ్మల్ని కలిసే అవకాశం ఇస్తే కచ్చితంగా మేం ప్రశ్నిస్తామన్నారు. కానీ, మోదీ వచ్చినప్పుడు మా పార్టీ వాళ్లను హౌస్ అరెస్టులు చేస్తారు కదా?. నేను మాట్లాడే ప్రజా సమస్యల కన్నా.. నేను మాట్లాడే ఇతర అంశాలనే మీడియా హైలెట్ చేస్తోందన్నారు. నిన్న కూడా వక్ఫ్ యాక్ట్ అంశం వదిలిపెట్టి వివేకా హత్య అంశాన్నే మీడియా హైలెట్ చేసిందని తెలిపారు. జగన్ వాదనలపై మాట్లాడితే పోలవరం అంశం పక్కకు వెళ్లి మిగిలిన అంశాలు హైలెట్ అవుతున్నాయి. ప్రజా సమస్యలపై మాట్లాడినప్పుడు నాకు కవరేజి ఇవ్వాలని కోరారు. జగన్ రెడ్డి స్వయంగా ఏంఓయూపై సంతకం పెట్టారు. నా పిల్లలకు ఆస్తి ఇస్తున్నట్లు ఆయనే ప్రకటించారు. గిఫ్ట్ డీడ్‌ను మా అమ్మ విజయలక్ష్మికి జగన్ చేశారు. గిఫ్ట్ ఇచ్చి మళ్లీ ఇచ్చిన షేర్లు వెనక్కి ఇవ్వాలని ఆమెపై కేసు వేశారు. తల్లిపై కేసులు వేసిన కొడుకుగా జగన్ రెడ్డి మిగిలిపోతారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

## గతంలో ఇలాంటి ఘటనలు చూశామా..? : కేటీఆర్

**హైదరాబాద్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుక్కల దాడిలో ఓ జింక ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఎంతోగానో కలిసివేసిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇదివరకు ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా హెచ్‌సీయూలో చూశామా అని కాంగ్రెస్‌ను ఆయన నిలదీశారు. ఈ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికే అంటాయని కేటీఆర్ పేర్కొన్నారు. అత్యాశతో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వం జింకలకు నెలవైన కంచ గచ్చిబౌలి భూములను ధ్వంసం చేసింది. దీంతో ఆ ప్రాంతంలో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ జింకను చంపాయి. కంచ గచ్చిబౌలి మినీ ఫారెస్ట్‌ను రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా ధ్వంసం చేయడం వల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. వన్యప్రాణుల ఈ దారుణ హత్యపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరుగుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది. దీంతో అది చనిపోయింది.

ఇక చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అందిస్తున్నారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జనాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి ముప్పు కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు.

# ఫార్మాసిస్ట్ ఆత్మహత్య బాధాకరం : పవన్‌కళ్యాణ్

అమరావతి: ఫార్మాసిస్ట్ నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అన్నారు. బాధిత విద్యార్థిని కుటుంబానికి కూటమి ప్రభుత్వ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆత్మహత్యకు కారకుడిపై చట్ట ప్రకారం చర్యలుంటాయన్నారు. రాజమండ్రిలో ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమని.. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నట్లు తెలిపారు. కిమ్స్ ఆసుపత్రిలో ఇంటర్న్‌గా ఉన్న నాగాంజలి తన సూసైడ్ నోట్‌లో కారకుడిగా పేర్కొన్న ఆసుపత్రి ఏజీఎం డా.దువ్వాడ దీపక్‌ను ఇప్పటికే అరెస్టు చేసినట్లు పోలీసులు తెలియచేశారన్నారు. కచ్చితంగా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థినులు, యువతుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటువంటి ఘటనలు చోటు చేసుకున్నప్పుడు పోలీసు శాఖ కూడా మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టడంతో పాటు బాధిత వర్గం ఆవేదనను, భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. తోటి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడితే విద్యార్థులు ఆందోళనకు లోనవుతారని తెలిపారు. కోల్‌కతాలోని ఆర్జికర్ మెడికల్ కాలేజీలో చోటు చేసుకున్న అత్యాచార, హత్య ఘటన సమయంలో మెడికోలు ఆందోళనలు చేయడాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు, యువతులకు భరోసా, ధైర్యం కల్పించాల్సిన బాధ్యత పోలీసులు తీసుకోవాలని సూచించారు. రాజమండ్రి ఘటన నేపథ్యంలో అనుసరించాల్సిన జాగ్రత్తలు, చర్యల గురించి హోంశాఖ మంత్రి అనిత, డీజీపీకి తెలియజేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కిమ్స్ ఆస్పత్రిలో ఏజీఎం దీపక్ వేధింపులతో అధిక మోతాదులో మత్తుమందు తీసుకుని ఆత్మహ త్యాయత్నానికి పాల్పడిన ఫార్మసిస్ట్ నాగాంజలి చికిత్స పొందుతూ మృతిచెందింది. 12 రోజుల పాటు వెంటిలేటర్‌పై మృత్యువుతో పోరాడిన ఆమె.. చివరకు ఓడిపోయింది. దీంతో నాగాంజలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం పూర్తి అయిన అనంతరం ఆమె స్వగ్రామం ఏలూరు జిల్లా జీలుగుమిల్లీ మండలం రౌతుగూడెం స్వగృహానికి నాగాంజలి పార్థివదేహం చేరుకుంది.

# శాంతిభద్రత పరిరక్షణలో రేవంత్ ప్రభుత్వం విఫలం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్




హైదరాబాద్: శాంతి భద్రతలు కాపాడటంలో రేవంత్ సర్కార్ ఘోర వైఫల్యం చెందిందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. గత వారం రోజుల్లోనే నలుగురు మహిళలపై అత్యాచార ఘటనలు జరిగాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. మేడ్చల్ ఎంఎంటీఎస్ మహిళా బోగిలో ఉన్నప్పటికీ మహిళపై అత్యాచారం జరిగింది. సంగారెడ్డి కందిలో భర్తను కట్టేసి మహిళపై అత్యాచారానికి పాల్పడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ గుడి దగ్గర మహిళపై సామూహిక అత్యాచారం జరిగింది. మార్చి 31న జర్మనీ మహిళపై పహాడీ షరీఫ్‌లో అత్యాచారం జరిగింది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే హోం మంత్రిగా ఉన్నా ఇన్ని అత్యాచారాలు జరగడం ఏందీ? ఘోరమైన ఘటనలు జరుగుతున్నా రేవంత్ రెడ్డి వాటిపై కనీసం సమీక్షలు ఎందుకు పెట్టలేదు? రాష్ట్రంలో ఆడబిడ్డలపై అఘాయిత్యాలు జరుగుతుంటే, క్రైమ్ రేట్ పెరుగుతుంటే పోలీసులు మాత్రం తెలంగాణ భవన్ (బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం) చుట్టూ తిరుగుతున్నరు. బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా సైనికులపై అక్రమ కేసులు పెట్టే పనిలో బిజీగా ఉన్నారు. నిన్న ఒక్కరోజే బీఆర్ఎస్ సోషల్ మీడియాపైన తెలంగాణ పోలీసులు 16 కేసులు నమోదు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ఫార్మాసిస్ట్ ఆత్మహత్య బాధాకరం : పవన్‌కళ్యాణ్

అమరావతి: ఫార్మాసిస్ట్ నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అన్నారు. బాధిత విద్యార్థిని కుటుంబానికి కూటమి ప్రభుత్వ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆత్మహత్యకు కారకుడిపై చట్ట ప్రకారం చర్యలుంటాయన్నారు. రాజమండ్రిలో ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమని.. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నట్లు తెలిపారు. కిమ్స్ ఆసుపత్రిలో ఇంటర్న్‌గా ఉన్న నాగాంజలి తన సూసైడ్ నోట్‌లో కారకుడిగా పేర్కొన్న ఆసుపత్రి ఏజీఎం డా.దువ్వాడ దీపక్‌ను ఇప్పటికే అరెస్టు చేసినట్లు పోలీసులు తెలియచేశారన్నారు. కచ్చితంగా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థినులు, యువతుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటువంటి ఘటనలు చోటు చేసుకున్నప్పుడు పోలీసు శాఖ కూడా మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టడంతో పాటు బాధిత వర్గం ఆవేదనను, భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. తోటి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడితే విద్యార్థులు ఆందోళనకు లోనవుతారని తెలిపారు. కోల్‌కతాలోని ఆర్జికర్ మెడికల్ కాలేజీలో చోటు చేసుకున్న అత్యాచార, హత్య ఘటన సమయంలో మెడికోలు ఆందోళనలు చేయడాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు, యువతులకు భరోసా, ధైర్యం కల్పించాల్సిన బాధ్యత పోలీసులు తీసుకోవాలని సూచించారు. రాజమండ్రి ఘటన నేపథ్యంలో అనుసరించాల్సిన జాగ్రత్తలు, చర్యల గురించి హోంశాఖ మంత్రి అనిత, డీజీపీకి తెలియజేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కిమ్స్ ఆస్పత్రిలో ఏజీఎం దీపక్ వేధింపులతో అధిక మోతాదులో మత్తుమందు తీసుకుని ఆత్మహ త్యాయత్నానికి పాల్పడిన ఫార్మసిస్ట్ నాగాంజలి చికిత్స పొందుతూ మృతిచెందింది. 12 రోజుల పాటు వెంటిలేటర్‌పై మృత్యువుతో పోరాడిన ఆమె.. చివరకు ఓడిపోయింది. దీంతో నాగాంజలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం పూర్తి అయిన అనంతరం ఆమె స్వగ్రామం ఏలూరు జిల్లా జీలుగుమిల్లీ మండలం రౌతుగూడెం స్వగృహానికి నాగాంజలి పార్థివదేహం చేరుకుంది. అంబులెన్స్ లో మృతదేహాన్ని స్వగృహానికి చేర్చారు అధికారులు. అంజలి నివాస వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జీలుగుమిల్లీ పోలీసులు భద్రత ఏర్పాట్లు చేశారు.

# హైకోర్టులో కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి చుక్కెదురు

అమరావతి: ఏపీ హైకోర్టులో మద్యం కుంభకోణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడు కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి చుక్కెదురైంది. మద్యం కుంభకోణం కేసులో సాక్షిగా తమ ముందు హాజరుకావాలని కసిరెడ్డికి సీఐడీ నోటీసులు (సీఆర్పీసీ సెక్షన్ 160) ఇచ్చింది. అయితే సీఐడీ నోటీసులను కొట్టివేయాలని కోరుతూ కసిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. సీఐడీ ఇచ్చిన నోటీసులపై జోక్యం చేసుకునేందుకు న్యాయస్థానం నిరాకరించింది. తదుపరి నోటీసు జారీ చేసి విచారణకు పిలిచే ముందు సహేతుకమైన సమయం ఇవ్వాలని సీఐడీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి కూడా హైకోర్టులో చుక్కెదురైన విషయం తెలిసిందే. ఈ కేసులో మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై నిన్న గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. అయితే మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది. మద్యం కుంభకోణం కేసులో గత ఏడాది సెప్టెంబర్ 23న సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై మార్చి 24న హైకోర్టులో వాదనలు జరిగాయి. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది టి.నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించగా.. సీఐడీ తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీ నారాయణ వాదనలు వినిపించారు. ఈ కేసులో మిథున్‌రెడ్డిని నిందితుడిగా చేర్చలేదని, రికార్డులను పరిశీలిస్తే ఈ దశలో ఆయనపై ఎలాంటి నేరారోపణలూ లేవని, విచారణకు హాజరుకావాలని ఆదేశించలేదని సీఐడీ తరపు న్యాయవాది తెలిపారు. దర్యాప్తు ప్రాథమిక దశలో ఉన్నందున అరెస్ట్ చేస్తారనే ఆందోళన అవసరం లేదన్నారు. ఈ క్రమంలో ఈ బెయిల్ పిటిషన్‌కు విచారణార్హత లేదని సిద్ధార్థ లూథ్రా వాదించారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు తీర్పు ఏప్రిల్ 3కు వాయిదా వేయగా.. నిన్న మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది.

Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

# సంపాదకీయం

## ఆన్‌లైన్ జూదాలను అడ్డుకోలేరా !

జూదాలు ప్రాణాలు తీస్తున్నాయి. జూదమొక్కటే కాకుండా మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటివన్నీ యువతను మత్తులో దింపుతున్నాయి. ఆ తరవాత అరాచక శక్తులుగా చేస్తున్నాయి. చివరకు ప్రాణ్యాలు తీస్తున్నాయి. వందలాదిమంది యువత ఆన్‌లైన్ గేమ్‌లకు బలవుతున్నారు. అయినా కఠిన చర్యలు కానరావడం లేదు. విచ్చలవిడి స్వేచ్ఛ కూడా భయంలేకుండా చేస్తోంది. చట్టాలను గౌరవించడం లేదు. హత్యలు,ఆత్మహత్యలు సర్వసాధారణం అయ్యాయి. వీటిని అరికట్టేందుకు నిరంకుశ విధానాలు అవసరం. ప్రధానంగా బెట్టింగ్ యాప్‌లతో డబ్బుతో పాటు ప్రాణాలు పొగొట్టుకుంటున్నారు. అరికట్టాల్సిన పాలకులు చోద్యం చూస్తున్నారు. ముందుగా ఇంటర్‌నెట్ నుంచి ఇలాంటి యాప్‌లను నిషేధించే విషయంలో చర్యలు లేవు. యాప్లు, మద్యం, గుట్కా ప్రకటనలు నేటికీ వస్తున్నాయి. ప్రముఖ నటులు నటించిన ప్రకటనలు టీవీల్లో కోకొల్లలు. వీటిని తక్షణమే నిషేధించాలి. ఆన్‌లైన్‌లో బెట్టింగ్ యాప్‌లను పోర్న్ వీడియోలను నిలిపివేయాలి. గల్ఫ్, చైనా, కొరియా లాంటి దేశాల్లో ఇలాంటి వీడియాలో అస్సలు కనిపించవు. వాటిపై సంపూర్ణ నిషేధం ఉంది. మనం మాత్రం యదేచ్ఛగా ప్రోత్సహిస్తున్నాం. ఆన్‌లైన్ బెట్టింగులలో కాసినో యాప్‌ల నుండి పోకర్, రౌలెట్, బ్లాక్ జాక్, జంగ్లీ, రమ్మీ వంటి వాటితో పాటు లాటరీ యాప్‌లు...ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. ఇవన్నీ ఎక్కడో విదేశాల నుండి నడిపిస్తున్నా మన దేశంలో మరింత ప్రభావం చూపిస్తున్నాయి. వీటి బారిన పడి యువత ప్రాణాలు తీసుకుంటున్నారు. డబ్బులు వస్తున్నాయి కదాని టీవీ ఛానళ్లు యధేచ్ఛగా ప్రసారం చేస్తున్నాయి. క్రికెట్ బెట్టింగ్ యాప్ మాయలో పడి ఇటీవల ఓ యువకుడు ఇంట్లో ఉన్నదంతా ఊడ్చేశాడు. అలాగే దానిని మానుకోలేక పోతున్నానని చెబుతూ రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. దేశంలో ఇలాంటి ఆత్మహత్యలు నిత్యకృత్యంగా మారాయి. ఇటీవల హైదరాబాద్ మెట్రో రైల్లో ఓ బెట్టింగ్ యాప్‌ను అడ్వటంల్గ÷జ్ చేసినప్పుడు పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో తొలగించాల్సి వచ్చింది. ఈ బెట్టింగ్ యాప్‌ల ను సినీ, క్రీడా స్టార్లు ప్రమోట్ చేయడంతో ఈ మోజులో సామాన్యులూ పడుతున్నారు. వీటికి తోడు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల చెలామణీ విపరీతంగా పెరిగింది. పెద్ద పెద్ద సెలబ్రెటీలు, సినిమా స్టార్లు, రాజకీయ నాయకుల పిల్లలు దొరికిపోవడం చూస్తున్నాం. ఇలాంటివన్నీ తక్షణం నిషేధిస్తే తప్ప యువతను రక్షించుకోలేం. ఇక సంక్రాంతి వచ్చిందంటే చాలు....కోడి పందేలు పెద్దఎత్తున జరుగుతాయి. కోర్టులు వీటిని నిషేధించినా రాజకీయ నాయకులే దగ్గరుండి మరీ కోడిపందేలు ఆడించడం చూస్తున్నాం. దీంతో కోట్లాది రూపాయలు ఏటా చేతులు మారుతున్నాయి. కొందరను బికారులై రోడ్డున పడుతున్నారు. పేకాట స్థావరాలకు లెక్కేలేదు. చాటుమాటుగా నేటికీ పేకాటను ఆడేస్తున్నారు. యువతతో పాటు స్కూల్ పిల్లలు సైతం వారి తల్లిదండ్రుల ఫోన్లలో ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఫోన్ నుండే యుపిఐ ల ద్వారా లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న ఘటనలు మన కళ్ల ముందే కనబడుతున్నాయి. నిర్దిష్టంగా లెక్కలు లేకపోయినా వీటి పర్యవసానంగా ఆత్మహత్యలు చేసుకున్నవారు, తమ ఆస్తులను అమ్ముకున్నవాళ్లు వేలల్లో ఉంటున్నారు. ఆర్థికంగా అనేక కుటుంబాలు చితికిపోయాయి. ఎన్నో కుటుంబాలు అనాధలయ్యాయి. పిల్లలను పోగొట్టుకున్న తల్లిదండ్రులు బాధలు వర్ణనాతీతం. వీటి కోసం హత్యలు కూడా జరిగినట్టు వార్తలు చూస్తున్నాం.. ఈ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సెలబ్రెటీలు, యూట్యూబర్లు తోణం స్పందించాలి. సమాజానికి చేటు చేస్తున్న ఇటువంటి యాప్‌ల ద్వారా డబ్బు సంపాదించాలన్న యావ నుంచి వారు బయటపడాలి. బెట్టింగ్ క్రీడలో వందల కోట్ల రూపాయలు కాజేసిన వారిపై ఇక్కడ కేసులు నమోదు కావడంతో దుబాయ్ లాంటి దేశాలకు పారిపోయినా ప్రభుత్వాలు కళ్లప్పగించి చూస్తున్నాయి. ఈ బెట్టింగ్

యాప్‌లపై 'పబ్లిక్ గేంబ్లింగ్ యాక్ట్ 1867' వచ్చినా, అనంతర కాలంలో వీటిపై నిర్ణయాధికారం ఆయా రాష్ట్రాలకు వదిలేయడంతో అడ్డూఅదుపూ లేకుండా పోయింది. ఈ బెట్టింగ్ ఆటల ప్రభావం మరింత పెరగడంతో 2023లో 174 యాప్‌లను నిషేధించినా ఇంకా అనేక యాప్‌లకు అనుమతులు ఉండడం, మరికొన్నిటిని విదేశాల నుండి నిర్వహిస్తుండడంతో ఈ జూదం మోజు మన దేశంలో కూడా తీవ్రంగా ఉంది.

ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 28 శాతం జి.ఎస్.టి వసూలు చేస్తున్న మన ప్రభుత్వానికి ఏడాదికి 7 వేల కోట్లు ఆదాయం వస్తున్నది. వచ్చే ఏడాది 14 వేల కోట్లు జిఎస్‌టి వసూళ్ల టార్గెట్‌గా పెట్టుకున్నట్లు- కేంద్రం ప్రకటించింది. దీనిపై దండిగా ఆదాయం రావడంతో నిషేధంపై ప్రభుత్వం పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదు. ప్రజలు ఊమయినా ఫరవాలేదు... మా ప్రభుత్వానికి ఆదాయం రావాలనే ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. సులభంగా ఆదాయం రావాలన్న మోజులో యువత ఉన్నట్లుగానే, ప్రభుత్వాలకు కూడా జిఎస్టీ ద్వారా ఆదాయం పెరిగితే చాలన్న విధంగా ఉంది. పన్నుల రూపంలో ఆదాయం వస్తుందంటే దేనినైనా ప్రమోట్ చేస్తామన్న రీతిలో ప్రభుత్వం తీరు ఉంది. వ్యభిచారంపై వందశాతం జిఎస్టీ వస్తుందంటే..అనుమతిస్తారా అన్నది ఆలోచించాలి. కేంద్రం తక్షణం ఇలాంటి దుర్మార్గపు యాప్‌లను నిషేధించాలి. వీటిపై తక్షణం నియంత్రణ విధించాలి. ఆన్‌లైన్ జూదానికి యువత బానిసలు అవుతుంటే ఉపేక్షించడం సరికాదు. సులువుగా డబ్బు సంపాదించేయాలనే యావతో యువత మోసపోతుంటే... అది ప్రమాదమని తెలిసి, తప్పు అని గ్రహించినా ప్రభుత్వాలు నిషేధించకుండా ప్రోత్సహించడం దారుణం కాక మరోటి కాదు. ఇది పెద్ద మాఫియాగా మారడం, హవాలా రూపంలో డబ్బును చలామణీ చేయడం, ఇవి ప్రభుత్వాలనే శాసించే స్థాయికి వెళ్లాయంటే దీని వెనుక ఉన్న సూత్రధారులు ఎంత బలమైనవారో ఊహించవచ్చు! అధికారంలో ఉన్న బిజెపి దేశభక్తి ఇలాంటి విషయాల్లో దూకుడుగా వ్యవహరించాలి. దేశాన్ని నిర్వీర్యం చేసే యాప్‌లను, ఆన్‌లైన్ మోసాలను అరికట్టాలి. యువత పెడదారి పడుతున్న వేళ కఠిన నిర్ణయాలకు పూనుకోవాలి.

## కాంగ్రెస్ తీరుమార్చుకోవాలి !

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పయనం అగమ్యగోచరంగా ఉంది. ముఖ్యంగా ఎపిలో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అక్కడ ఎవరు వచ్చినా ఆ పార్టీ బతికి బట్టకట్టడం కష్టం. గత ఎన్నికలకు ముందు షర్మిల పగ్గాలు చేపట్టినా పెద్దగా లాభం లేకుండా పోయింది. చివరకు ఆమె కూడా గెలవలేదు. వైఎస్ వారసత్వాన్ని అందిపుచ్చుకోవడంలో జగన్ సఫలమైనా..పాలనలో విఫలం అయ్యారు. స్వార్థపూరిత రాజకీయాలు జగన్ పతనాన్ని శాసించాయి. ఇప్పుడు షర్మిల పోరాటం వల్ల జగన్‌కు నష్టం జరగిందే తప్ప కాంగ్రెస్‌కు లబ్ది చేకూరలేదు. తెలంగాణలో బిజెపికి దక్కాల్సిన అధికారం అనూహ్యంగా కాంగ్రెస్‌కు దక్కింది. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక చేస్తున్న కార్యక్రమాలు కొంతమేరే ఫలితం ఇచ్చినా, సమర్థ నేతగా రుజువు చేసుకోలేక పోతున్నారు. బహునాయకత్వం, ప్రతిదానికీ హైకామండ్ ముందు మోకరిల్లాల్సి రావడం వంటి కారణాల వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో పలచనవుతోంది. మంత్రులతంతా ఎవరికివారు యమునా తీరే అన్నట్లుగా ఉంటున్నారు. తమ శాఖల పరిధిలోని కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయలేక పోతున్నారు. దేవాయదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు ఈ రెండు శాఖల్లో ఏం జరుగుతుందో తెలియడం లేదు. అడవుల పెంపకం లేదు. కోతులు గ్రామాలను పట్టిపీడిస్తున్నా పట్టించుకోవడం లేదు. దేవాలయ భూముల చెరను విడిపించలేకపోతున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలకే పరిమితం అయ్యారు. ఎక్కడా రోడ్ల అభివృద్ధి జరగడం లేదు. రాజధాని హైదరాబాద్ అంతర్గత రోడ్లు ఏడాది దాటినా అభివృద్ధిక నోచలేదు.

## ఏప్రిల్ 5న ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

### బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

### ఏప్రిల్ 6న ధ్వజారోహణం

### ఏప్రిల్ 6, 7వ తేదీలలో కవి సమ్మేళనం

తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 04





ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 6 నుండి 14వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఏప్రిల్ 5న సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించనున్నారు. శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలకు విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టిటిడి విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఆలయంలో ప్రత్యేక క్యూలైన్లు, ఎండవేడిని తట్టుకునేలా చలువపందిళ్లు ఏర్పాటుచేశారు. ఆలయ పరిసరాల్లో బారికేడ్లు ఏర్పాటుచేశారు. ఆలయ గోపురాలు, కల్యాణవేదిక, ఇతర ప్రాంతాల్లో పుష్పాలంకరణలు, రంగురంగుల విద్యుత్ దీపాలు, విద్యుత్ కటౌట్లతో శోభాయమానంగా అలంకరించారు. భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కౌంటర్లు తదితర ఏర్పాట్లు చేశారు.

**ఏప్రిల్ 6న ధ్వజారోహణము**

ఏప్రిల్ 6న ధ్వజారోహణంతో శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9.30 నుండి 10.15 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం, రాత్రి 7 నుండి 9 గంటల వరకు శేష వాహనసేవ జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 6న శ్రీ రామనవమి, ఏప్రిల్ 9న హనుమత్సేవ, ఏప్రిల్ 10న గరుడసేవ జరగనున్నాయి. ఏప్రిల్ 11న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా జరుగనుంది. అనంతరం గజ వాహనసేవ నిర్వహిస్తారు. ఏప్రిల్ 12న రథోత్సవం నిర్వహిస్తారు. ఏప్రిల్ 14న ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఏప్రిల్ 15న సాయంత్రం 5.30 నుండి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహిస్తారు. ప్రతిరోజూ ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి.

**కవి సమ్మేళనం :**

శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినం, శ్రీ పోతన జయంతిని పురస్కరించుకుని టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 6వ తేదీ సాయంత్రం 4 నుండి రాత్రి 7 గంటల వరకు పోతన భాగవతం అంశంపై కవి సమ్మేళనం నిర్వహించనున్నారు. ఏప్రిల్ 7వ తేదీ రామయాణంలోని కాండలపై కవి సమ్మేళనం జరుగుతుంది.

**ఆలయ చరిత్ర**

ఈ ఆలయానికి పురాతన, చారిత్రక ప్రాశస్త్యం ఉంది. ఒకే శిలపై సీతారామ లక్ష్మణ దేవతామూర్తులు ఉండడం వల్ల ఒంటిమిట్టను ఏకశిలానగరం అని కూడా అంటారు. పురాణాల ప్రకారం ఆలయ చరిత్ర ఇలా ఉంది. శ్రీమహావిష్ణువు త్రేతాయుగంలో శ్రీరామచంద్రునిగా అవతరించాడు. సీతాలక్ష్మణ సమేతుడై దండకారణ్యంలో సంచరిస్తుండగా సీతాదేవి దప్పిక తీర్చేందుకు భూమిలోనికి బాణం వేయగా నీరు బుగ్గ పుట్టింది. అదే ఒంటిమిట్ట రామతీర్థం అయింది. సీతాన్వేషణ కోసం జాంబవంతుడు సహకరించాడు. ఆ జాంబవంతుడు సేవించిన సీతాలక్ష్మణ సమేత శ్రీ రామచంద్రుడే ఒంటిమిట్ట గుడిలో కొలువై ఉన్నాడు.

**శాసనాల ప్రకారం :**

ఈ ఆలయాన్ని మూడు దశల్లో నిర్మించారని, 14వ శతాబ్దంలో నిర్మాణం ప్రారంభమై 17వ శతాబ్దంలో పూర్తయిందని ఇక్కడున్న శాసనాల ద్వారా తెలుస్తోంది. ఉదయగిరిని పాలించిన కంపరాయలు ఈ ప్రాంతంలో ఒకసారి సంచరిస్తాడు. వేట మీద జీవనం సాగించే వంటడు, మిట్టడు ఇక్కడికొచ్చిన కంపరాయలకు, ఆయన పరివారానికి శ్రీరాముడు సృష్టించిన బుగ్గనీటితో దప్పిక తీరుస్తారు. వీరిరువురి కోరికపై కంపరాయలు ఆలయాన్ని నిర్మించి ఒంటిమిట్ట గ్రామాన్ని ఏర్పాటుచేస్తాడు. క్రీ.శ 1356లో బుక్కరాయలు ఈ ఆలయాన్ని ప్రారంభించాడు. ఆ తరువాత కాలంలో విజయనగరరాజులు, మట్లిరాజులు క్రమంగా గుడికి అంతరాళం, రంగమండపం, మహాప్రాంగణం, గోపురం, రథం నిర్మించారు. ఒంటిమిట్ట చుట్టుపక్కల గ్రామాల రాబడిని ఆలయ కైంకర్యాలకు వినియోగించారు. వావిలికొలను సుబ్బారావు భిక్షాటన చేసి విరాళాలు సేకరించి ఆలయానికి పూర్వ వైభవం తెచ్చారు.

**రాములవారిపై సాహిత్యం :**

ఎందరో మహాకవులు తన సాహిత్యం ద్వారా శ్రీరామచంద్రుని కరుణకు పాత్రులయ్యారు. పోతన ఇక్కడే భాగవతాన్ని అనువదించినట్టు తెలుస్తోంది. అయ్యలరాజు తిప్పయ్య ఒంటిమిట్ట రఘువీర శతకం చెప్పారు. రామభద్రుడు 'రామాభ్యుదయం' రచించారు. నల్లకాల్వ అయ్యప్ప ఒంటిమిట్ట రాముని వరం పొంది వరకవి అయ్యారు. ఉప్పు గొండూరు వేంకటకవి ఒంటిమిట్ట రశరథరామ శతకం చెప్పారు. వావిలికొలను సుబ్బారావు ఆంధ్రవాల్మీకి రామాయణాన్ని మందర వ్యాఖ్యతో రచించారు. తాళ్లపాక అన్నమయ్య రామునిపై పలు సంకీర్తనలు ఆలపించారు.

## పేద ప్రజలను ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు వేధిస్తే కఠిన చర్యలు తప్పవు

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఏప్రిల్ 4:




నందికొట్కూరు పట్టణంలో ఉన్న ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు పేద ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నందికొట్కూర్ అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి శుక్రవారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత కొంతకాలంగా నందికొట్కూరు పట్టణంలో ఉన్న స్పందన ఫైనాన్స్ ద్వారా లోను అమౌంట్ తీసుకున్న ప్రజలు వాయిదాలు కట్టడంలో కొంచెం లేటు కావడంతో కంపెనీవారు వినకుండా ఇంటి వద్దనే ఉంటూ వేధింపులకు గురి చేస్తున్నారని బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది అదేవిధంగా కొందరు తీసుకుని అమౌంటు కట్టలేక పోవడంతో మానసికంగా ఒత్తిడికి లోనై ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో సంబంధిత ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ యజమానులను స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు ప్రతి ఒక్కరూ ఆర్బిఐ బ్యాంకు నిబంధనలు ప్రకారమే పనిచేయాలని వారికి సూచించడం జరిగింది.

## కేంద్రీకరణ దిశగా ప్రభుత్వం తీరు



### దేశాన్ని అగాధంలోకి నెడుతున్న విధానాలు

### కేంద్ర ప్రభుత్వంపై సోనియా విమర్శలు

న్యూఢిల్లీ: ప్రస్తుత ప్రభుత్వ మూడు అంశాల ఎజెండా విద్యా రంగంలో వినాశకరమైన పరిణామాలకు దారితీస్తోందని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ విమర్శించారు. సెంట్రలైజేషన్, కమర్షియలైజేషన్, కమ్యూనలైజేషన్ అనే మూడు సి... లు దేశ విద్యా విధానాన్ని శాసిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత దశాబ్దంలో అధికారాన్ని కేంద్రీకరించడం, విద్యను వ్యాపారంగా చేయడం, పాఠ్యపుస్తకాలు, పాఠ్యాంశాలు మతతత్వం చేయడం వారికి తెలిసిన ప్రక్రియ అని సోనియా విమర్శించారు. తాజాగా ఒక పత్రికకు రాసిన వ్యాసంలో ఆమె దేశంలోని పలు అంశాలపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వ పనితీరు కేంద్రీకరణ దిశగా సాగుతోందని, అత్యంత హానికరమైన పరిణామాలు విద్యా రంగంలోనే ఉన్నాయని సోనియా అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా మంత్రులతో కూడిన కేంద్ర విద్యా సలహా మండలి సమావేశం 2019 సెప్టెంబర్ నుండి ఇప్పటివరకూ జరుపలేదన్నారు. జాతీయ విద్యా విధానం 2020 అమలుపై రాష్ట్ర ప్రభుత్వాలతో కనీసం ఒక్కసారైనా చర్చలు జరిపారా అని ఆమె నిలదీశారు. విద్య కేంద్ర రాష్ట్రాల ఉమ్మడి అంశమైనా కేంద్ర ప్రభుత్వం ఒంటరి పోకడలకు పోతోందని విమర్శించారు. విద్యావ్యవస్థ ద్వారా చిన్నారుల్లో విద్వేషాన్ని పెంచడమనే ఆరెస్సెస్, బీజేపీ సుదీర్ఘ కాంక్షను ఇప్పుడు నెరవేర్చుకుంటున్నారని ఆమె అన్నారు. మహాత్మా గాంధీ హత్యోదంతాన్ని, మొగలుల పాలనా విషయాలను పుస్తకాల నుంచి ఎందుకు తొలగించారన్నారు. తగిన నైపుణ్యాలు లేకపోయినా ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీల్లో వారి సిద్ధాంతాలకు

అనుగుణంగా ఉన్నవారికే కీలక బాధ్యతలు అప్పగిస్తున్నారని సోనియా ఆక్షేపించారు. విద్యావ్యవస్థపై సాగుతున్న ఈ మారణహోమం వెంటనే ఆగిపోవాలని సోనియా తన వ్యాసంలో కోరుకున్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# హృదయపూర్వక కృతజ్ఞతలు

**ఎమ్మిగనూరుఉత్తేజిత న్యూస్**



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శిగా నన్ను నియమించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారికి, జిల్లా అధ్యక్షులు శ్రీ యస్.వి మోహన్ రెడ్డి గారికి, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారికి,సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారికి,యువ నాయకలు శ్రీ బుట్టా ప్రతుల్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.ఈ బాధ్యతను నాకు అప్పగించడం ద్వారా నాపై ఉంచిన నమ్మకాన్ని నేను గౌరవంగా స్వీకరిస్తున్నాను. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే దిశగా నిరంతరం కృషి చేస్తూ, పట్టణ అభివృద్ధికి నా వంతు సేవను అంకితంగా అందించేందుకు ప్రయత్నిస్తాను. మునుపటిలాగే పార్టీ సిద్ధాంతాలను నమ్మి, పార్టీ బలోపేతానికి పాటుపడతాను.నాకు మద్దతుగా నిలుస్తున్న పార్టీ శ్రేణులకు, నా అనుచరులకు, మిత్రులకు, అభిమానులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ప్రేమ, ఆదరణ, మద్దతు ఎప్పటికీ నాకు శక్తిగా నిలుస్తాయి.

మీ
జెరుబండి రఘువీర
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి ,
ఎమ్మిగనూరు

# నందికొట్కూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా వీరం ప్రసాద్ రెడ్డి...

**మాండ్ర ,గిత్త లకు కృతజ్ఞతలు**

**విద్యావంతునికి చైర్మన్ గిరి.**

**రైతు సమస్యలపై అవగాహన కలిగిన వీరం.**

**బాణసంచా కాలుస్తూ సంబరాలు**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఏప్రిల్ 4 :**





నంద్యాల జిల్లా నందికొట్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా మండల పరిధిలోని 10బొల్లవరం గ్రామానికి చెందిన వీరం ప్రసాద్ రెడ్డికి దక్కింది. రాష్ట్రంలోని అధికార కూటమి ప్రభుత్వం రెండో విడత మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవులను శుక్రవారం విడుదల చేసింది. నందికొట్కూరు నియోజకవర్గం 10 బొల్లవరం గ్రామానికి చెందిన కీర్తిశేషులు డాక్టర్ శివరామిరెడ్డి కుమారుడైన వీరం ప్రసాదరెడ్డి ఇంజనీరింగ్ విద్యలో పట్టభద్రుడు. తండ్రి డాక్టర్ శివరామిరెడ్డి ప్రభుత్వ వైద్యుడుగా పని చేస్తూనే పది రూపాయలకి వైద్యం చేస్తూ నియోజకవర్గంలో అందరికీ సుపరి చితుడు. వీరం ప్రసాద్ రెడ్డి 2014వ సంవత్సరంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో బొల్లవరం గ్రామ ఎంపీటీసీ గా గెలిచి మండల అధ్యక్ష పదవి ఓసి కావడంతో ఎంపీపీగా ప్రసాద్ రెడ్డి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. రాజకీయాల్లోకి వచ్చిననాటి నుండి మాండ్ర, గౌరు వర్గాల వెంటనే నడుస్తూ నియోజకవర్గంలో పనిచేస్తూ అందరితో కలిసి మెలసి నేడు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని దక్కించుకున్నారు. వైసీపీలో ఎంపీటీసీగా గెలిచినప్పటికీ అప్పటి రాజకీయ లలో వచ్చిన మార్పుల కారణంగా తమ నాయకుడు మాండ్ర శివానందరెడ్డి తోపాటు టిడిపిలో చేరిన నాటినుండి పార్టీ అభివృద్ధి



కొరకు వీరం ప్రసాదరెడ్డి ఎనలేని కృషి చేశారు. నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ఎంపీపీ హోదాలో కృషి చేశారు. 2024 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి గా పోటీ చేసిన గిత్త జయ సూర్య గెలుపునకు విశేష కృషి చేశారు. టిడిపి పార్టీలో క్లస్టర్ కోఆర్డినేటర్ గా ఉంటూ అందరిని సమన్వయం చేసుకుంటూ పార్టీ అభ్యర్థి గెలుపులో కీలక పాత్ర పోషించారు. బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ, యువ గళం,లాంటి కార్యక్రమాల్లో పార్టీ ఆదేశాల మేరకు చురుకుగా పని చేసినందుకు వీరం ప్రసాదరెడ్డికి మార్కెట్' "చైర్మన్ గిరి "ని దక్కిందని ఆయన తెలిపారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి కేటాయించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు,నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్చార్జ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య ల కృషి ఎనలేనిది వారికి కృతజ్ఞతలు తెలిపారు వీరం ప్రసాద్ రెడ్డి.విద్యావంతుడైనప్పటికీ రైతు సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి అని పలువురు తెలిపారు. పార్టీకి అధిష్టానానికి విధేయుడుగా ఉన్న వీరం నే చైర్మన్ గిరి వరించిందని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే స్వగ్రామైనా అల్లూరులో బాణసంచా కాలుస్తూ,

ఎమ్మెల్యే జయసూర్య టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి లకు స్వీట్ తినిపిస్తూ ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు.

# కందనాతి గ్రామంలో పిడుగు పాటుకు బాలుడి మృతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరామర్శ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు ఏప్రిల్ 4 శుక్రవారం**

ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు మండలంలోని కందనాతి గ్రామంలో దురదృష్టకర సంఘటన చోటుచేసుకుంది. బోయ మారెన్న గారి కుమారుడు బోయ రవి (15 సంవత్సరాలు) పొలం పనిలో ఉండగా పిడుగు పడి మృతి చెందాడు.ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే, శ్రీమతి బుట్టా రేణుక గారి పర్సనల్ అసిస్టెంట్ సందీప్ కుమార్ గారు, జిల్లా చేనేత అధ్యక్షుడు ఎం.కె. శివప్రసాద్
, మండల యువ నాయకులు బి.బసిరెడిం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో కూడా ఈ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కందనాతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయ బోడ్డన్న, వెంకటేష్, వీరేష్, మరెన్న, నరసన్న, కేశన్న, శ్రీరాములు, కేశవ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేటర్లకు ముగిసిన శిక్షణ


**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఏప్రిల్ 4ఉత్తేజిత ప్రతినిది**



స్వయం సహాయక సంఘ సభ్యులకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో అవసరమైన జీవనోపాదులు, రుణాలు గురించి ఎంపిక చేసిన ఎన్యుమరేటర్లకు గత మూడు రోజుల నుంచి శిక్షణ ఇస్తున్నట్లు సెర్ప్ మండల ఏపిఎం రమేష్ తెలిపారు. సి.బెళగల్ మండలంలోని స్థానిక మండల మహిళా సమైక్య కార్యాలయంలో గత మూడు రోజుల నుంచి గ్రామ సమాఖ్య సహాయకురాలుకు, ఎన్యుమరేటర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ మండలంలో ఉన్న డ్రాక్వా సంఘాలను ఒక యూనిట్గా తీసుకొని ప్రతి ఐదు సంఘాలకు చదువుకున్న ఎన్యుమరేటర్ను గుర్తించామన్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో సంఘ సభ్యుల వద్దకు వెళ్లి మొబైల్ యాప్ ద్వారా కుటుంబ అవసరాలకు కావలసిన రుణప్రణాళికను తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. డ్వాక్రా మహిళలు వివిధ వ్యాపారాలు చేసేందుకు అవసరమైన ఎంతైనా రుణాన్ని అందించేందుకు వారి వివరాలు సమర్పించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మాలో సభ్యురాలు పేరు, డ్వాక్రా సంఘం పేరు, చేయాల్సిన వ్యాపారం, కావలసిన రుణం, కుటుంబ సభ్యుల ఆదాయ వనరులు తదితర అంశాలను ఖాళీల్లో భర్తీ చేసి జాబితాలు తయారు చేయాలన్నారు.

స్వయం సహాయక సంఘాల సభ్యులకు వ్యక్తిగతంగా రుణాలు అందించి వారి ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం చేయూత నిస్తోందని, వారి జీవనోపాదుల మెరుగుకు ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తూ, ఆదయాభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనీస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రమేష్, వెలుగు సీసీలు, విఓఎలు, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇస్తున్న ఏపీఎం రమేష్

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమాజ సేవా దృక్పథానికి ప్రతీక డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి జయంతి




డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి 110వ జయంతిని పురస్కరించుకుని, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, ఎమ్మిగనూరు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతుంది. స్వాతంత్ర్య సమరయోధుడు, నిబద్ధతగల ప్రజానేత అయిన జగ్జీవన్ రామ్ గారి సేవలను స్మరించుకుంటూ, ఆయనకు గౌరవంగా ఈ సభ ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఎమ్మిగనూరు పట్టణ/మండలం, నందవరం మండలం, గొనెగండ్ల మండలాలకు చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ/మండల కమిటీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానం గల ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా మనవి. స్థలం: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, శిల్పా ఎస్టేట్, ఎమ్మిగనూరు. సమయం: ఉదయం 09:30 గంటలకుమీ ప్రేమాభిమానంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం!
ఇట్లు,
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, ఎమ్మిగనూరు.

# రేణిగుంట విమానాశ్రయం నందు ప్రముఖుల పర్యటనల నేపథ్యంలో ఏర్పాట్లు భద్రత తదితర అంశాలపై ఎస్పీతో కలిసి సమీక్షించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఏప్రిల్04**



రేణిగుంట విమానాశ్రయం నందు ప్రముఖుల పర్యటనల నేపథ్యంలో చేపట్టాల్సిన పలు చర్యలపై మరియు విమానాశ్రయ పరిధిలో భద్రతా చర్యలపై తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్.ఎస్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తో కలిసి శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు విమానాశ్రయ అధికారులు, రెవెన్యూ, పోలీస్, సిఐఎస్ఎఫ్ తదితర అధికారులతో సమీక్ష నిర్వహించి వీఐపీ లాంజ్, పార్కింగ్, సెక్యూరిటీ తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ భూమినాథన్, సీఎస్ఓ రాజేంద్ర ప్రసాద్, సిఐఎస్ఎఫ్ అధికారి బహదూర్, అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, ఆర్డీఓ శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, డిఎస్పీ శ్రీలత, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నాణ్యత పరిశీలన

**సి.బెలగల్ ఉత్తేజిత న్యూస్ ఏప్రిల్ 4**



సి.బెళగల్ మండలంలో కొండాపురం, ఇనగండ్ల, సి.బెళగల్, కంబదహాల్ గ్రామాలలో ఇటీవల నిర్మించిన సిసి రోడ్ల నాణ్యతను క్వాలిటీ కంట్రోల్ డి.ఈ రవీంద్రారెడ్డి, క్వాలిటీ కంట్రోల్ ఏ.ఈ విజయభాస్కర్ శుక్రవారం పంచాయతీరాజ్ ఏఈ వెంకట్ ప్రకాష్ తో కలిసి పరిశీలించారు. గ్రామాల్లో నిర్మించిన సిసి రోడ్ల నాణ్యత పై సంతృప్తిని వ్యక్తం చేశారు. సీసీ రోడ్ల నిర్మాణంలో ఎక్కడ రాజీ పడకుండా నాణ్యమైన రోడ్ల నిర్మించాలని తెలిపారు. సిసి రోడ్ల నిర్మాణానికి ఉపయోగించిన మెటీరియల్ వివరాలను మండల పంచాయతీరాజ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ లో ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# హృదయపూర్వక కృతజ్ఞతలు

**ఎమ్మిగనూరు ఉత్తేజిత ప్రతినిది**



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడిగా నన్ను నియమించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారికి, జిల్లా అధ్యక్షులు శ్రీ యస్.వి మోహన్ రెడ్డి గారికి, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారికి,సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారికి,యువ నాయకలు శ్రీ బుట్టా ప్రతుల్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.ఈ బాధ్యతను నాకు అప్పగించడం ద్వారా నాపై ఉంచిన నమ్మకాన్ని నేను గౌరవంగా స్వీకరిస్తున్నాను. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే దిశగా నిరంతరం కృషి చేస్తూ, పట్టణ అభివృద్ధికి నా వంతు సేవను అంకితంగా అందించేందుకు ప్రయత్నిస్తాను. మునుపటిలాగే పార్టీ సిద్ధాంతాలను నమ్మి, పార్టీ బలోపేతానికి పాటుపడతాను. నాకు మద్దతుగా నిలుస్తున్న పార్టీ శ్రేణులకు, నా అనుచరులకు, మిత్రులకు, అభిమానులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ప్రేమ, ఆదరణ, మద్దతు ఎప్పటికీ నాకు శక్తిగా నిలుస్తాయి.

మీ
బి.యస్ బజారి రెడ్డి
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు,
ఎమ్మిగనూరు.

# వక్ఫ్ బిల్ సవరణ చట్టం కచ్చితంగా రాజ్యాంగ మూల సూత్రాలకు వ్యతిరేకం.

దామోదరం రాధాకృష్ణమూర్తి Ex పీసీసీ ప్రధాన కార్యదర్శి, చైర్మన్ దామోదరం సంజీవయ్య చారిటబుల్ ట్రస్ట్ గత దశాబ్ద కాలంగాఆర్ఎస్ఎస్ నడిపిస్తున్న బిజెపి ప్రభుత్వం మతపరమైన చిచ్చు పెడుతూ విద్వేషాలను రెచ్చగొడుతూనే ఉంది.అందులో భాగంగానే వక్ఫ్ సవరణ బిల్లు.వక్ఫ్ బోర్డు ను ఉమిద్ గా పేరు మార్చడంలోనే కుట్ర మొదలైందని చెప్పవచ్చు.దాదాపుగా నాలుగు లక్షల ఐదువేల హెక్టార్ల వక్ఫ్ ఆస్తులను బిజెపి ప్రభుత్వం ఏదో రకంగా స్వాధీనం చేసుకుని ముస్లింల అస్తిత్వాన్ని దెబ్బతీసే కుట్రలు చేయటమే ఈ సవరణ బిల్లు.రాజ్యాంగం ప్రకారం మతపరమైన విషయాలలో ఆ%శ్రీ% మతానికి సంబంధించిన వాళ్లే ఉంటారు. మరి కొత్తగా వస్తున్న ఉమిద్ బిల్లులో ముస్లిమేతరలను కూడా సభ్యులుగా చేర్చడమే కుట్ర కోణాన్ని స్పష్టంగా చెబుతుంది.
అందుకే రాజ్యాంగ వ్యతిరేకమైన ఏ కార్యక్రమమైనా కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుంది. అన్ని మతాల ఉన్నత్యాన్ని, సమైక్యతను గుర్తించి లౌకిక దేశంగా ప్రపంచానికి దిక్సూచి ఇలా పనిచేస్తుంది అని తెలియజేస్తూ ముస్లింల అస్తిత్వాన్ని ధ్వంసం చేసే వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నాను.

# అందరి సమన్వయంతో నాటుసారా నిర్మూలన : ఎక్సైజ్ ఏఎస్ జఫరుల్లా



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఏప్రిల్ 4 :**

నాటుసారా రహితగా నందికొట్కూరు తీర్చిదిద్దేందుకు అందరూ సమష్టిగా పనిచేయాలని నందికొట్కూరు ఎక్సైజ్ ఎస్సై జఫరులా పిలుపునిచ్చారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని నీలి షికారి పేటలో నవోదయం టు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కళాజాతా బృందాలు నాటుసారా వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి చైతన్యం తీసుకొస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అధికారులందరూ పాల్గొనాలని ఆదేశించారు. గ్రామ, పట్టణ, డివిజన్ స్థాయిల్లో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. నాటుసారా వినియోగం వల్ల కలిగే నష్టాలు, ఆరోగ్య ఇబ్బందులు, సామాజిక, ఆర్థిక సమస్యలపై ప్రజలు కూడా అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.నాటు సారా వలన కలిగే దుష్ప్రభావాలను వివరించారు. నాటు సారా అమ్మిన తయారుచేసిన రవాణా చేసిన చట్టప్రకారంగా నేరమన్నారు. నాటు సారా తయారీ, విక్రేతలపై పిడి యాక్ట్ ను కూడా ప్రయోగించబడుతుందని హెచ్చరించారు. అలాగే ఆయా ప్రదేశాల్లో నిర్మూలన పోస్టర్ను ఆవిష్కరించి, వితరణ చేశారు.

# శ్మశాన వాటికలు శుభ్రంగా ఉంచండి..

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 04.**

శ్మశాన వాటికలను శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం బాలాజి కాలని లోని శ్మశాన వాటికను, బాలాజి కాలని, ఎల్.ఐ.సి.రోడ్డు, సంస్కృత విద్యాపీఠం, రిజర్వాయర్ కాలని తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేష్, నరసింహ ఆచారి, హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని శ్మశాన వాటికలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అన్ని ప్రాంతాలలో పారిశుధ్ద్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. రిజర్వాయర్ కాలనిలో వాటర్ ట్యాంక్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి పరిశుభ్రమైన నీరు సరఫరా చేయాలని అన్నారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందని పిర్యాదులు వస్తున్నాయి పరిష్కరించాలని వెటర్నరీ అధికారిని ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మధు, ఏసిపి బాలాజి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.


# కాంగ్రెస్ తీరుమార్చుకోవాలి !

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పయనం అగమ్యగోచరంగా ఉంది. ముఖ్యంగా ఎపిలో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అక్కడ ఎవరు వచ్చినా ఆ పార్టీ బతికి బట్టకట్టడం కష్టం. గత ఎన్నికలకు ముందు షర్మిల పగ్గాలు చేపట్టినా పెద్దగా లాభం లేకుండా పోయింది. చివరకు ఆమె కూడా గెలవలేదు. వైఎస్ వారసత్వాన్ని అందిపుచ్చుకోవడంలో జగన్ సఫలమైనా..పాలనలో విఫలం అయ్యారు. స్వార్థపూరిత రాజకీయాలు జగన్ పతనాన్ని శాసించాయి. ఇప్పుడు షర్మిల పోరాటం వల్ల జగన్కు నష్టం జరగిందే తప్ప కాంగ్రెస్కు లబ్ది చేకూరలేదు. తెలంగాణలో బిజెపికి దక్కాల్సిన అధికారం అనూహ్యంగా కాంగ్రెస్కు దక్కింది. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక చేస్తున్న కార్యక్రమాలు కొంతమేరే ఫలితం ఇచ్చినా, సమర్థ నేతగా రుజువు చేసుకోలేక పోతున్నారు. బహునాయకత్వం, ప్రతిదానికీ హైకామండ్ ముందు మోకరిల్లాల్సి రావడం వంటి కారణాల వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో పలచనవుతోంది. మంత్రులతంతా ఎవరికివారు యమునా తీరే అన్నట్లుగా ఉంటున్నారు.

ఉత్తేజిత దినపత్రిక



# వినియోగదారుల భద్రతకు ఏఐ: ఎన్‌పీసీఐ




చెన్నై: దేశంలో యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) చెల్లింపులు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో.. డిజిటల్ లావాదేవీల్లో వినియోగదారులకు మరింత భద్రత కల్పించేందుకు కృత్రిమ మేధ (ఏఐ) తోడ్పాటును నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) తీసుకుంటోంది. వినియోగదారు భద్రతను బలోపేతం చేసేందుకు కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్ వంటి సాంకేతికతలను వినియోగించడంపై ప్రజలు, ప్రభుత్వ రంగ బ్యాంకుల భాగస్వామ్యంలో ప్రయోగాత్మక అధ్యయనం చేస్తున్నట్లు ఎన్‌పీసీఐ చీఫ్ రిస్క్ అధికారి విశ్వనాథ్ కృష్ణమూర్తి తెలిపారు. గత నెలలోనే యూపీఐ లావాదేవీల సంఖ్య 1830 కోట్లకు చేరింది. గతేడాది మార్చితో పోలిస్తే ఈ సంఖ్య 36% అధికం. గత నెల యూపీఐ లావాదేవీల విలువ దాదాపు రూ.24 లక్షల కోట్లుగా ఉందని, గతేడాదితో పోలిస్తే ఇది 25% అధికం.

గత 5 ఏళ్లలో యూపీఐ వినియోగం 74% వార్షిక సమ్మిళిత వృద్ధి సాధించింది. యూపీఐ సేవలు ప్రారంభమైనప్పటి నుంచి 46 కోట్ల మందికి పైగా వినియోగదారులు నమోదయ్యారు. యూపీఐ సురక్షిత లావాదేవీలపై ప్రజల్లో అవగాహన పెంచుతున్నామని, ఇందుకోసం బాలీవుడ్ నటుడు పంకజ్ త్రిపాఠి ప్రచారకర్తగా టీవీ ప్రకటనలు రూపొందించినట్లు విశ్వనాథ్ పేర్కొన్నారు.

2008లో ఆర్‌బీఐ, ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ సంయుక్తంగా ఎన్‌పీసీఐను ఏర్పాటు చేశాయి. దేశంలో రిటెయిల్ చెల్లింపు వ్యవస్థలను ఎన్‌పీసీఐ పర్యవేక్షిస్తుంది.




# భారత్‌పై ప్రతీకార సుంకం 26%

**ప్రతి దేశంపై కనీసం 10% సుంకం**

**ఇప్పటికీ ఇతర దేశాలు విధిస్తున్న టారిఫ్‌ల్లో సగమే వేస్తున్నాం**

**అర్ధరాత్రి నుంచి అమల్లోకి**

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన**

ప్రపంచ దేశాలన్నీ ఉత్కంఠగా ఎదురు చూసిన ప్రకటన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి వెలువడింది. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని.. అయితే కనీసం 10% సుంకం చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. అమెరికా ఉత్పత్తులపై అధిక సుంకాలు విధిస్తున్న ఇతర దేశాలపై మాత్రం.. ఆయా దేశాలు విధిస్తున్న సుంకాల్లో సగం మేర తాము విధిస్తున్నట్లు స్పష్టం చేశారు. భారత్ తమ ఉత్పత్తులపై 52% సుంకం విధిస్తున్నందున, తాము 26% సుంకం విధిస్తున్నట్లు స్పష్టం చేశారు. భారత కాలమానం ప్రకారం బుధవారం అర్ధరాత్రి దాటాక 1.30 గంటలకు (అమెరికా కాలమానం ప్రకారం బుధవారం సాయంత్రం 4 గంటలకు) వాషింగ్టన్ డీసీలోని వైట్‌హౌస్ రోజ్‌గార్డెన్‌లో తన క్యాబినెట్ సహచరుల సమక్షంలో ట్రంప్ వివిధ దేశాలపై విధిస్తున్న ప్రతీకార సుంకాలను వెల్లడించారు. వీటికి సంబంధించిన అధికారిక ఆదేశాలపై సంతకం చేశారు. చైనా, జపాన్, థాయ్‌లాండ్, వియత్నాం, భారత్ తమపై అధిక సుంకాలు విధిస్తున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. అమెరికా పౌల్ట్రీ ఉత్పత్తులపై ఐరోపా కూటమి అనుసరిస్తున్న తీరును ట్రంప్ విమర్శించారు. వాహనాలు, వాహన విడిభాగాలపై 25 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు తెలిపారు.

# మారుతీ సుజుకీ గ్రాండ్ విటారాపై 62 వేలు పెంపు

దిల్లీ: ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ వివిధ మోడళ్లపై ధరల పెంపును ప్రకటించింది. ఏప్రిల్ 8 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయి. ఉత్పత్తి, నిర్వహణ వ్యయాలు పెరిగిన నేపథ్యంలో కార్ల ధరలను పెంచుతున్నట్లు మారుతీ సుజుకీ వెల్లడించింది. కనిష్ఠంగా రూ.2,500 నుంచి గరిష్ఠంగా రూ.62 వేల వరకు వివిధ మోడళ్లపై ఈ పెంపును ప్రకటించింది. సవరించిన ధరల ప్రకారం.. మారుతీ సుజుకీకి చెందిన కాంపాక్ట్ ఎస్‌యూవీ ఫ్రాంక్స్ ధర రూ.2,500 మేర పెరగనుంది. డిజైర్ టూర్ ఎస్ రూ.3 వేలు, మల్టీ పర్పస్ వెహికల్స్ ఎక్స్‌ఎల్ 6, ఎర్టిగా రూ.12,500 చొప్పున పెరగనున్నాయి. వ్యాగనార్ ధర రూ.14వేలు, ఈకో వ్యాన్ ధర రూ.22,500 చొప్పున పెంచుతున్నట్లు మారుతీ సుజుకీ తెలిపింది. ఎస్‌యూవీ గ్రాండ్ విటారాపై రూ.62 వేల వరకు పెంచుతున్నట్లు కంపెనీ పేర్కొంది. ఎంట్రీ లెవల్ ఆల్టో కే10 నుంచి ఎంపీవీ ఇన్విక్టో వరకు వివిధ వాహనాలను మారుతీ విక్రయిస్తోంది. జనవరిలో వివిధ మోడళ్లపై రూ.32,500 వరకు ధరల పెంపును మారుతీ ప్రకటించడం గమనార్హం.




# రాణించిన సూచీలు.. 23,300 ఎగువకు నిఫ్టీ



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఐటీ, బ్యాంకింగ్ స్టాక్స్ కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. మరికొన్ని గంటల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ సహా మరికొన్ని దేశాలపై సుంకాలు ప్రకటించనున్న వేళ మన సూచీలు రాణించడం గమనార్హం. సెన్సెక్స్ 600 పాయింట్ల మేర రాణించగా.. నిఫ్టీ 23,300 ఎగువన ముగిసింది. భారత కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 1.30 గంటలకు ట్రంప్ తన నిర్ణయాన్ని ప్రకటించనున్నారు. వెంటనే సుంకాలు అమల్లోకి రానున్నాయని శ్వేతసౌధం ఇప్పటికే ప్రకటించింది.

సెన్సెక్స్ 76,146.28 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,024.51) లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభంలో కాస్త ఒడుదొడుకులకు లోనైన సూచీకి ఆఖర్లో కాస్త కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఇంట్రాడేలో 76,064.94- 76,680.35 మధ్య కదలాడిన సూచీ.. చివరికి 592.93 పాయింట్ల లాభంతో 76,617.44 వద్ద ముగిసింది. నిఫ్టీ 166.65 పాయింట్లు లాభపడి 23,332.35 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.51గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో జొమాటో, టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్, మారుతీ సుజుకీ, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా రాణించాయి. నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎల్‌అండ్‌టీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74.21 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 3163 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

# ఫోర్బ్స్ సంపన్నుల జాబితాలో మళ్లీ మస్కే నంబర్ వన్

ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ మరోసారి సంపన్నుల జాబితాలో తొలిస్థానంలో నిలిచారు. ఫోర్బ్స్ సంస్థ విడుదల చేసిన సంపన్నుల జాబితా 2025లో ముందువరుసలో ఉన్నారు. 342 బిలియన్ డాలర్ల నికర విలువతో ఆయన అగ్రస్థానం దక్కించుకున్నారు. గతేడాదితో పోలిస్తే మస్క్ సంపద 147 బిలియన్ డాలర్లు పెరిగింది. ప్రపంచ కుబేరుడు మస్క్‌కు టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్ వంటి ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలు ఉన్నాయి. ప్రస్తుతం యూఎస్ 902 మంది సంపన్నులతో బిలియనీర్ హబ్‌గా కొనసాగుతోంది. చైనాలో 516 మంది బిలియనీర్లు ఉండగా.. భారత్‌లో 205మంది ఉన్నారు.

ప్రముఖ భారత వ్యాపారవేత్త ముకేశ్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థానంలో నిలిచారు. ఆసియాలో అత్యంత సంపన్న భారతీయుడిగా కొనసాగుతున్నారు. మరో భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ 56.3 బిలియన్ డాలర్ల సంపదతో 28వ స్థానంలో ఉన్నారు. ఆసియాలో అత్యంత ధనవంతుడైన నాలుగో వ్యక్తి, దేశంలో అత్యంత ధనవంతుడైన రెండో వ్యక్తిగా నిలిచారు. చైనాకు చెందిన జాంగ్ యిమింగ్ 65.5 బిలియన్ డాలర్లతో ఈ జాబితాలోని బిలియనీర్లలో 23వ స్థానం దక్కించుకోగా అదే దేశానికి చెందిన జాంగ్ షాన్షాన్ 57.7 బిలియన్ డాలర్లతో 26వ స్థానంలో ఉన్నారు.

ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా ప్రకారం.. ఈసారి 288 మంది కొత్త వ్యక్తులు ఇందులో చేరారు. వీరిలో రాక్ స్టార్ బ్రూస్ స్ప్రింగ్‌స్టీన్ (1.2 బిలియన్ డాలర్లు), బాలీవుడ్ సినీ నటుడు ఆర్నాల్డ్ స్వార్జెనెగర్ (1.1 బిలియన్ డాలర్లు) హాస్యనటుడు జెర్రీ సీన్ఫెల్డ్ (1.1 బిలియన్ డాలర్ల) ఉన్నారు. హెడ్జ్ ఫండ్ లెజెండ్ జిమ్ సైమన్స్ భార్య మార్లిన్ సైమన్స్ (31 బిలియన్ డాలర్లు) వీరిలో అందరికంటే సంపన్నమైన వ్యక్తిగా నిలిచారు. గతేడాది మే నెలలో ఆయన మరణించారు.



## మీలోని భయమే వారికి ఆయుధం

**డిజిటల్ అరెస్టులపై నితిన్ కామత్**



డిజిటల్ యుగంలో మోసాలు పెరిగిపోతున్నాయి. ఎప్పుడు ఏ రూపంలో, ఎవరు వల వేస్తారో గుర్తించడం కష్టంగా మారుతోంది. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ పేరిట మోసాలు మరీ ఎక్కువగా నమోదవుతున్నాయి. దేశంలో డిజిటల్ అరెస్టులు పెరుగుదలపై ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ జెరోదా సహ వ్యవస్థాపకుడు, కంపెనీ సీఈఓ నితిన్ కామత్ ఆందోళన వ్యక్తంచేశారు. వాటి బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సోషల్‌మీడియాలో పంచుకున్నారు. ఈ ఏడాదిలో డిజిటల్ అరెస్టులతో భారతీయులు ఏకంగా రూ.2 వేల కోట్లు కోల్పోయారని నితిన్ కామత్ తెలిపారు. ప్రజల్లో భయాన్ని ఆసరాగా చేసుకొని డిజిటల్ అరెస్ట్ పేరిట మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. డిజిటల్ అరెస్టులు ఎలా జరుగుతాయో తెలిపారు. "పోలీసు అధికారి అంటూ మీకు కాల్ వస్తుంది. 'మీ పేరు మీద ఉన్న పార్శిల్‌లో డ్రగ్స్, ఇతర నిషిద్ధ వస్తువులు ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకున్నాం' అని చెబుతారు. వెంటనే వాట్సప్ నుంచి వీడియో కాల్ వస్తుంది. పోలీసు యూనిఫాం ధరించిన కేటుగాళ్లు కనిపిస్తారు. మిమ్మల్ని అరెస్టు చేస్తామని, కోర్టుకు తీసుకెళ్తామని బెదిరిస్తారు. ఇలాంటి కేసుల్లో కాల్ చేసే వ్యక్తి మాటలు నమ్మకంగా, అధికారికంగా ఉండడం కూడా బాధితుడిని నమ్మేలా చేస్తుంది. అరెస్ట్‌ను నివారించాలంటే వారి ఖాతాకు డబ్బు బదిలీ చేయమని అడుగుతారు. చదువుకున్న వాళ్లు ఎవరూ ఇలాంటి మోసాలకు గురికారని అనుకుంటాం. కానీ చాలామంది విద్యావంతులు కూడా వీరి వలలో చిక్కుకున్నారు" అని కామత్ అన్నారు.

## స్విగ్గీకి 158 కోట్ల జీఎస్టీ నోటీసులు

ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీకి ఆదాయపు పన్ను శాఖ నుంచి నోటీసులు అందాయి. కస్టమర్ల నుంచి వసూలు చేసిన డెలివరీ ఫీజుకు సంబంధించిన బకాయిలు చెల్లించాల్సి ఉందంటూ ఈ నోటీసులు వచ్చాయి. ఈ విషయాన్ని కంపెనీ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో పేర్కొంది. మొత్తం రూ.158.25 కోట్ల పన్ను చెల్లించాలని ఆదేశాలు వచ్చినట్లు పేర్కొంది.

## ప్రైమ్ వీడియోలో యాపిల్ టీవీ




ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ ప్రైమ్ వీడియో యూజర్లను ఆకట్టుకొనేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఓటీటీల మధ్య పోటీ పెరుగుతున్న నేపథ్యంలో వినియోగదారులను పెంచుకోవాలని చూస్తోంది. అందులో భాగంగా తన ఓటీటీ వేదికగా యాపిల్ టీవీ ప్లస్ సబ్‌స్క్రిప్షన్ సేవల్ని జోడించింది. అంటే ఇకపై ప్రైమ్ వీడియోలతో పాటు యాపిల్ టీవీ ం వీడియోలు వీక్షించవచ్చన్నమాట.

యాపిల్ టీవీ ప్లస్ వీడియోల కోసం ప్రైమ్ యూజర్లు యాడ్ ఆన్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ తీసుకోవాల్సి ఉంటుంది. నెలకు రూ.99 వెచ్చించి ఈ ప్లాన్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో ప్రైమ్ వీడియోలతో పాటు అదే ప్లాట్‌ఫామ్ వేదికగా యాపిల్ టీవీ ం వీడియోలు వీక్షించొచ్చు. నేటి (ఏప్రిల్ 2) నుంచే ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. గతేడాది అక్టోబర్‌లోనే అమెరికాలో ఈ తరహా సదుపాయాన్ని పరిచయం చేసింది. ఇప్పుడు మరిన్ని దేశాలకు విస్తరించింది. డిస్నీ హాట్‌స్టార్, జియో సినిమా విలీనం పూర్తయిన రెండు నెలల తర్వాత ప్రైమ్ వీడియో నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం.

## ఆర్‌బీఐకి కొత్త డిప్యూటీ గవర్నర్..

ఎన్‌సీఏఈఆర్ డైరెక్టర్ జనరల్ అయిన పూనమ్ గుప్తాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ గవర్నర్‌గా కేంద్రం నియమించింది. మూడేళ్ల పాటు ఆమె డిప్యూటీ గవర్నర్ పదవిలో కొనసాగనున్నారు. తాజా నియామకాన్ని నియామకాల కేబినెట్ కమిటీ ఆమోదించిందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. డిప్యూటీ గవర్నర్‌గా ఎండీ పాత్రా జనవరిలో పదవీ విరమణ చేసినప్పటి నుంచి ఆ పదవి ఖాళీగా ఉంది. ఎంపీసీ భేటీకి ముందు ఈ నియామకం జరిగింది.

## మూడేళ్ల కనిష్ఠానికి టెస్లా విక్రయాలు.. కంపెనీ షేర్లు డౌన్




వాషింగ్టన్: ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు మరో షాక్ తగిలింది. మార్చితో ముగిసిన త్రైమాసికంలో మస్క్‌కు చెందిన కార్ల తయారీ సంస్థ టెస్లా విక్రయాలు 13 శాతం మేర క్షీణించి మూడేళ్ల కనిష్ఠానికి చేరాయి. దీంతో బుధవారం నాటి ట్రేడింగ్‌లో కంపెనీ షేర్లు 6 శాతం మేర పతనమయ్యాయి. అమెరికా రాజకీయాల్లో మస్క్ ఒక వర్గానికి కొమ్ము కాస్తుండడంతో పాటు పోటీ కంపెనీల నుంచి వస్తున్న కొత్త కొత్త మోడళ్ల వైపు వాహనదారులు మొగ్గు చూపుతుండడం విక్రయాలు పడిపోవడానికి ప్రధాన కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా గతేడాది జనవరి-మార్చి త్రైమాసికంలో టెస్లా 3,86,810 యూనిట్లను విక్రయించింది. గతేడాదితో పోలిస్తే విక్రయాలు తగ్గినా 3.72 లక్షల కార్లు అమ్ముడయ్యే అవకాశం ఉందన్న అంచనాలు వెలువడ్డాయి. వాస్తవంలో 3,36,681 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. టెస్లా విక్రయాల విషయంలో గతేడాది మస్క్ మాట్లాడుతూ.. 2025లో 20-30 శాతం వృద్ధిని నమోదు చేస్తామని ఇన్వెస్టర్లకు హామీ ఇచ్చారు. అందుకు విరుద్ధంగా క్షీణత నమోదు కావడం, మార్కెట్ అంచనాలను ఏమాత్రం అందుకోకపోవడంతో కంపెనీ షేర్లు పతనం అయ్యాయి.

# డ్రై ఫ్రూట్స్ తింటే..



ఈ రోజుల్లో అధిక బరువు కారణంగా ఇబ్బంది పడేవారి సంఖ్య పెరుగుతోంది. చాలా మంది బరువు తగ్గడానికి.. కఠిన ఆహార నియమాలు పాటిస్తూ ఉంటారు. కొందరు తినడం మానేసి కడుపు కాల్చుకుంటుంటే.. మరికొందరు రుచి లేని ఆహారం తింటూ ఇబ్బంది పడుతుంటారు. కడుపు కాల్చుకోకుండా, టేస్టీ ఫుడ్ తింటూ కూడా బరువును తగ్గించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఆ కోవకు చెందినవే డ్రై ఫ్రూట్స్. బరువును తగ్గించడానికి, కంట్రోల్‌లో ఉంచడానికి డ్రై ఫ్రూట్స్ తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. డ్రై ఫ్రూట్స్‌లోని మినరల్స్, విటమిన్స్, మంచి కొవ్వులు.. బరువును తగ్గించడానికి సహాయపడతాయి.

బరువు ఎలా తగ్గిస్తాయి.. మన డైట్‌లో డ్రై ఫ్రూట్స్ చేర్చుకుంటే.. మెటబాలిక్ రేట్ మెరుగుపడుతుంది. వీటినిలోని మినరల్స్, ఎంజైమ్స్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి.. ఇవన్నీ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ అధిక జీవక్రియ రేటుకు దారితీస్తుంది, ఫలితంగా శరీరంలో వేడి ఉత్పత్తి పెరిగి.. శక్తి వ్యయం పెరుగుతుంది. డ్రైఫ్రూట్స్ మన ఆహారంలో చేర్చుకుంటే.. ఎక్కువ సేపు కడుపును నిండుగా ఉంచుతాయి. వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది మీ కడుపును ఎక్కువ సేపు నిండుగా ఉంచుతుంది, అతిగా తినకుండా నిరోధిస్తుంది. డ్రై ఫ్రూట్స్ శరీరంలోని కొవ్వుగా నిల్వ ఉన్న కేలరీల సంఖ్యను తగ్గించడానికి తోడ్పడతాయి. మీరు బరువు తగ్గాలనుకుంటే.. ఏ డ్రైఫ్రూట్స్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.









ఎండుద్రాక్ష.. ఎండుద్రాక్ష తరచు మీ ఆహారంలో చేర్చుకుంటే.. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. నానబెట్టిన ఎండుద్రాక్షలు తీసుకుంటే.. ఇంకా ప్రభావవంతంగా పని చేస్తాయని అంటున్నారు. ఇవి స్వీట్ క్రేవింగ్స్‌ను తగ్గిస్తాయి, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. ఎండుద్రాక్షలో సోడియం తక్కువగా ఉంటుంది. అయోడిన్, ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి బరువును కంట్రోల్‌లో ఉంచడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. డ్రై అంజీర్‌లో ఫైబ్ కంటెంట్ అధికంగా ఉంటుంది. ఇది కడుపును ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది, జీర్ణక్రియకు సహాయపడుతుంది.తద్వారా చిరుతిండ్లు ఎక్కువగా తినకుండా నిరోధిస్తుంది. అంజీర్‌లోని పోషకాలు..జీవక్రియ రేటును ప్రోత్సహిస్తాయి. వీటిలో సమృద్ధిగా ఉండే.. ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ వ్యాయామం చేసే సమయంలో ఎక్కువ కేలరీలను బర్న్ చేయడానికి తోడ్పడతాయి. వీటిలోని ఫైబర్, పొటాషియం.. హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, శరీరంలో నీటి నిలుపుదలను తగ్గిస్తాయి. తాజా పండ్ల కంటే క్యాలరీలు తక్కువగా ఉంటాయి.

బాదం.. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ఆరోగ్యాన్నిచ్చే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ ఉండదు. విటమిన్-ఇ శాతం ఎక్కువే. ఇవన్నీ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బాదంలోని మెగ్నీషియం రక్తంలోని చక్కెరల్ని అదుపు చేస్తుంది. తద్వారా ఆహారం ఎక్కువగా తినాలన్న కోరిక తగ్గుతుంది. ఖర్జూరంలో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువ కాలం నిండుగా ఉంచుతుంది. మీరు అతిగా తినకుండా నిరోధిస్తుంది. ఖర్జూరంలోని విటమిన్ శక్తిని పెంచుతుంది. ప్రొటీన్లు, క్యాల్షియం, ఇనుము, పొటాషియం, మెగ్నీషియం, కాపర్.. ఎ, బి1, బి2.. వంటి విటమిన్లు, ఫ్రక్టోజ్, సెల్యులోజ్, ఫైబర్, ఎలక్ట్రోలైట్స్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి.



# మైదా, వరి పిండి బదులు..!










మనం ఇంట్లో ఎక్కువగా వరి పిండి, గోధుమ పిండి, మైదా ఎక్కువగా వాడుతుంటాం. చపాతీ, దోశలు, పిండి వంటలు చేయడానికి ఎక్కువగా పిండ్లే ఎక్కువగా వాడుతుంటారు. ఇక మైదాతో బిస్కెట్లు, బ్రెడ్లు, పఫ్‌లు, రోల్స్, నూడుల్స్, మంచూరియా ఇలా ఏది చూసినా అదే. మైదాలాంటి రిఫైండ్ పిండితో చేసిన పదార్థాలు దీర్ఘకాలిక వ్యాధులకు కారణవుతాయి. దీని వల్ల జీర్ణవ్యవస్థ దెబ్బతినడమే కాక గుండె సంబంధిత జబ్బులు, క్యాన్సర్ తదితర ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అంతేకాదు.. వరి, గోధుమ పిండిని మితంగానే తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. పోషకాల కంటెంట్, ఫైబర్ అధికంగా ఉండే.. పిండిని మన ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ పోషకాలు, గ్లూటెన్ ఫ్రీ , ఫైబర్ ఉండే తృణధాన్యాల పిండ్లు మన ఆహారంలో చేర్చుకోవాలని అంటున్నారు. శనగపిండి... శనగలు ప్రొటీన్ స్టోర్ హౌస్. అంతేకాదు వీటిలో ఎ,సి,బి6,పోలేట్,నియాసిన్, థైమీన్,మాంగనీస్, ఫాస్పరస్, ఐరన్, కాపర్ లాంటి విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఇది గ్లూటెన్ ఫ్రీ, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇందులో ఉండే ఫైబర్‌తో మలబద్ధకం సమస్య రాదు. పొట్టలోని బ్యాక్టీరియాను ఆరోగ్యంగా ఉంచుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. గుండె జబ్బులు రాకుండా చూడటమే కాదు.. బీపీని అదుపులో ఉంచుతుంది. మీరు వరి, మైదాకు బదులుగా శనగపిండిని వాడొచ్చు. క్వినోవా పిండిలో మన శరీరానికి కావాల్సిన తొమ్మిది రకాల అమైనో యాసిడ్స్ ఉంటాయి. వీటితో పాటు ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది. వీటితో పాటు మెగ్నీషియం, కాపర్ వంటి మినరల్స్ ఉంటాయి. ఇవి ఎముక ఆరోగ్యానికి, జీవక్రియల పనితీరును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పైగా ఇందులో గ్లూటెన్ ఉండదు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. ఓట్స్‌లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, కార్బోహైడ్రేట్స్ ఎక్కువ. ఇవి త్వరగా అరగవు. దీంతో ఎక్కువ సమయం ఆకలనిపించదు. దీంతో త్వరగా బరువు తగ్గుతారు. మైదా, వరి పిండికి బదులుగా ఇది మీ ఆహారంలో చేర్చుకుంటే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బ్రౌన్ రైస్ పిండి గ్లూటెన్ ఫ్రీ. దీనిలో మెగ్నీషియం, ఫాస్పరస్ విటమిన్ బి వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇది జీర్ణక్రియలో సహాయపడుతుంది. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. బాదం పిండిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, విటమిన్ ఇ పుష్కలంగా ఉంటాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది, బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. కొబ్బరి పిండిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది.

# ఈజీగా బరువు తగ్గుతారు..







అధిక బరువు అనేది లైఫ్‌స్టైల్ సరిగ్గా లేకపోవడంతో వస్తుంది. దీని వల్ల ఎన్నో సమస్యలు వస్తాయి. కొలెస్ట్రాల్ పెరగడం, హైబీపి, పక్షవాతం, గుండెపోటు వంటి వ్యాధులు వస్తాయి. చాలా మంది బరువు తగ్గడంపై శ్రద్ధ చూపరు. ఊబకాయాన్ని సీరియస్‌గా తీసుకోరు. కానీ, ఇది అనేక సమస్యలకి కారణం. కాబట్టి, బరువు తగ్గాలి. అది ఈజీగా ఎలానో తెలుసుకోండి.

మూడు వారాల్లోనే.. ఆయుర్వేద నిపుణుడు డా. దీక్షా భావ్‌సర్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని వెయిట్‌లాస్ రెసిపీస్ గురించి చెబుతున్నారు. మీరు ఈ ఆయుర్వేద బరువు తగ్గించే టిప్స్ ఫాలో అయితే, కేవలం 3 వారాల్లో బరువు తగ్గొచ్చు. ఆయుర్వేద నిపుణుల ప్రకారం బరువు తగ్గడాన్ని ఈజీగా చేయడంలో అల్లం నీరు హెల్ప్ చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి కొవ్వుని కరిగించి కార్బోహైడ్రేట్స్ జీర్ణం చేయడానికి, ఇన్సులిన్ ఉపయోగించే శరీర సామర్థ్యాన్ని ఎఫెక్ట్ చేస్తుంది. కాబట్టి, వెయిట్ లాస్ మేనేజ్‌మెంట్‌కి హెల్ప్ చేస్తుంది. సూర్యనమస్కారం.. సూర్య నమస్కార్ అనేది 12 విభిన్న యోగా భంగిమల పూర్తి చక్రం. ఇది ఎన్నో లాభాలని అందిస్తుంది. సూర్య నమస్కారం బరువు తగ్గడానికి కూడా హెల్ప్ చేస్తుంది. ఒక్కసారి సూర్య నమస్కారం సరిగ్గా చేస్తే 13.90 కేలరీలు బర్న్ అవుతాయి. కాబట్టి, రెగ్యులర్‌గా 12 సార్ల చేయాలని నిపుణులు చెబుతున్నారు. కపాలభాతి.. ప్రాణాయామం బరువు తగ్గడానికి మంచిది. ఇది నేరగా మన శరీర జీవక్రియ రేటు, ప్రేగు ఆరోగ్యం, జీవక్రియకి సంబంధించిన సమస్యలు దూరం చేసేందుకు రెగ్యులర్‌గా 10 నుంచి 15 నిమిషాల పాటు ఈ ప్రాణాయామాన్ని చేస్తే త్వరగా రిజల్ట్ ఉంటుంది. వాకింగ్.. ఉదయం, సాయంత్రం 40 నుంచి 50 నిమిషాల పాటు నడవడం వల్ల అధికబరువు తగ్గుతారు. ఎందుకంటే ఇది కేలరీలను బర్న్ చేయడానికి హెల్ప్ చేస్తుంది. రెగ్యులర్‌గా నడిస్తే పొట్టలోని కొవ్వు కరిగిపోతుంది. నిపుణులు ప్రకారం.. బరువు తగ్గడంలో డైట్ కూడా కీ రోల్ పోషిస్తుంది. మరీ ముఖ్యంగా సూర్యోదయం తర్వాత, సూర్యాస్తమయానికి ముందే తినడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు. దీనిని ఇంటర్మీటెంట్ ఫాస్టింగ్ అనొచ్చు. అంటే ఉదయం 9 స్టార్ట్ చేస్తే 5 ముగించడం, 10కి తింటే 6కి లాస్ట్ మీల్, 7 అయితే, 11కి లాస్ట్ మీల్ ఉండాలి. ఇలా కొన్ని టిప్స్ పాటించడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు.

# చెమట పడుతుందా..



చాలా మందికి ఏ కాలమైనా సరే చేతలు, కాళ్ళల్లో చెమట ఎక్కువగా పడుతుంది. ఇది సమస్యలా కనిపిస్తుంది. దీని వల్ల ఏ వస్తువులు పట్టుకున్నా కూడా ఇబ్బందిగా ఉంటుంది. అందుకే ఈ సమస్యని తగ్గించేందుకు ఎలాంటి టిప్స్ పాటించాలో చూద్దాం. సాధారణంగా ఎక్కువగా పరుగెత్తినా, నడిచినా, కష్టమైన బరువు మోసినా చెమటలు వస్తుంటాయి. కానీ, మరికొంతమందికి ఏం చేయకపోయినా అరచేతులు, పాదాలకు చెమటలు వస్తాయి. అలాంటి వారు బూట్లు, చెప్పులు వేసుకున్నా జారుతుంటాయి. దీని వల్ల చాలా ఇబ్బందిగా ఉంటుంది. దీనికోసం కొన్ని టిప్స్ ఫాలో అయిపోవచ్చు. అవేంటో ఇప్పుడు చూద్దాం. ముందుగా మీరు చేతులు, కాళ్ళని శుభ్రంగా క్లీన్ చేయాలి. ఇందుకోసం ఎక్కువగా హార్డ్ స్మెల్ వచ్చే సోప్స్ కాకుండా మైల్డ్ సోప్స్ వాడొచ్చు. దీని వల్ల చాలా వరకూ సమస్య తగ్గుతుంది. యాంటీ పెర్స్పిరెంట్స్.. ఇవి మెడికల్ షాపుల్లో దొరుకుతాయి. ఇవి పాదాలు, చేతుల కోసమే తయారైన ఓ లిక్విడ్. దీనికి అల్యూమినియం క్లోరైడ్ చేతులు, కాళ్ళలో చెమట ఉత్పత్తిని తగ్గిస్తుంది. ఇక కాళ్ళకి చెమట వచ్చే వారు గట్టిగా ఉండే షూ వేసుకోవడం మంచిది కాదు. వదులుగా ఉండేవాటిని తీసుకోవాలి. తేలికైన పదార్థాలతో తయారైన షూ వేసుకోవాలి. అరికాళ్ళలో చెమట వచ్చే వారు సాక్స్ ఎంచుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. నీటిని పీల్చుకునే మృదువుగా కాటన్ సాక్స్‌లు వాడడం మంచిది. ఇది అదనపు చెమటను గ్రహిస్తుంది. చేతులు, కాళ్ళ నుండి అదనపు చెమటను పీల్చడానికి టాల్కమ్ పౌడర్ వాడొచ్చు. వీటితో పాటు మొక్కజొన్న పిండిని కూడా వాడొచ్చు. దీని వల్ల అదనపు తేమ తగ్గుతుంది. చేతులు, కాళ్ళు ఎక్కువగా చెమట పట్టే సమస్య ఉన్నవారు బ్లాక్ టీ వాడొచ్చు. బ్లాక్ టీ డికాషన్‌లో అరచేతులు, అరికాళ్ళని 20, 30 నిమిషాలు ఉంచండి. ఇందులో అస్ట్రింజెంట్ లక్షణాలు అరచేతులు, పాదాల్లో అధిక చెమటని తగ్గిస్తాయి. యాపిల్ సైడర్ వెనిగర్ నీటిలో మిక్స్ చేసి అందులో చేతులు, కాళ్ళు 15 నిమషాల పాటు ఉంచండి. తర్వాత క్లీన్ చేయండి.

# ఏ బిందీ పెట్టుకుంటే మంచిదంటే..







బొట్టు.. ఇంతకుముందు కాలంలో అయితే కుంకుమ పెట్టుకునే వారు. కాలం మారేకొద్దీ ఇది ఫుల్ ట్రెండీగా మారిపోయింది. ఇందులోనే ముఖాకృతిని బట్టి ఎలాంటి స్టిక్కర్స్ ఎంచుకోవాలో ఇలా తెలుసుకోండి. వీటి వల్ల మీ ఫేస్ షేప్‌ని బట్టి చక్కని బిందీని ఎంచుకోవచ్చు. బొట్టు.. ముఖానికి అందాన్నివ్వడంలో ఈ బొట్టు కీ రోల్ పోషిస్తుంది. నేడు మార్కెట్‌లో ఎన్నో రకాల, రంగుల ఆకారాల బిందీలు దొరుకుతున్నాయి. వీటన్నింటిని మీరు కూడా స్టైల్ చేయాలనుకుంటున్నారా. ఇక్కడ కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. మీ ఫేస్ షేప్‌ని బట్టి చక్కని బిందీని ఎంచుకోవాలి. అప్పుడే మంచి లుక్ వస్తుంది. మరి ఆ టిప్స్ ఏంటో చూద్దాం. మీ ఫేస్ షేప్ గుండ్రంగా ఉంది. కానీ, మీరు అలాంటి గుండ్రంగా ఉండేవాటిని ఎంచుకోవద్దు. మీరు చక్కగా పొడుగ్గా ఉండే కొన్ని బిందీలు ఎంచుకోవచ్చు. దీని వల్ల మీ లుక్ ఎలివేట్ అవుతుంది. చూడ్డానికి నీట్‌గా కనిపిస్తుంది. హార్ట్ షేప్.. ఈ ఫేస్ షేప్ ఉన్నవారి నుదురు, గడ్డం చదునుగా ఉంటుంది. కాబట్టి, వీరు కూడా గుండ్రంగా ఉండే వాటిని ఎంచుకుంటే నుదురు మరీ పెద్దగా అనిపిస్తుంది. కాబట్టి, చిన్న గుండ్రంగా ఉండే బిందీలు పెట్టుకోవాలి. డైమండ్ షేప్.. వీరికి నుదురు చిన్నగా ఉంటుంది. గడ్డం, ముఖాకృతి చక్కగా ఉంటుంది. వీరు మరీ ఎక్కువగా డిజైన్స్ ఉండేవాటి కాకుండా సింపుల్‌గా ఉండే బిందీలు పెట్టుకోవడం మంచిది.. ఓవల్ షేప్.. ఓవల్ షేప్ ఉన్నవారికి నుదురు, గడ్డం ఉండేవారికి పొడుగ్గా ఉండే బిందీల కంటే గుండ్రంగా ఉండే ఎలాంటి బిందీలైనా ఎంచుకోవచ్చు. వీరికి ఇవి సరిగ్గా సరిపోతాయి. చతురస్రాకారంగా.. చతురస్రాకారం ఫేస్ షేప్ ఉన్నవారు కూడా అన్ని డిజైన్స్ కాకుండా మంచి హైలైట్‌గా ఉండే గుండ్రని, చంద్రుని ఆకారంలో ఉన్న బిందీలు పెట్టుకోవచ్చు. దీని వల్ల మీ ముఖం చూడ్డానికి చక్కగా కనిపిస్తుంది. కొన్ని గుర్తుంచుకోవాలి.. అయితే, మ్యాచింగ్ బిందీ పెట్టుకోవడం అనేది ఇంతకు ముందు ఫ్యాషన్. ఇప్పుడు కాంట్రాస్ట్ కూడా పెట్టుకోవచ్చు. మీరు వేసుకునే డ్రెస్‌లో ఏదైనా చిన్న మ్యాచింగ్ ఉన్న కలర్ బిందీ పెట్టుకోండి. దీంతో మీ బిందీ ఎలివేట్ అవుతుంది. కాబట్టి, ఇలాంటి కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అదే విధంగా మీరు ఎప్పుడు ఒకేలా కాకుండా కొన్ని ట్రై చేస్తుండాలి. దీంతో మీకే అర్థమవుతుంది. మీకు ఎలాంటి డిజైన్స్ నచ్చుతాయో. అదే విధంగా బిందీలను కొనేటప్పుడు మంచి బ్రాండ్‌వి కొనాలి. దీంతో ఎక్కువసేపు అవి ఉంటాయి. కొన్ని బిందీలు త్వరగా ఊడిపోతుంటాయి. అలా కాకుండా ఉండాలంటే పౌడర్ రాయాలి. టాల్కమ్ పౌడర్, కాంపాక్ట్ పౌడర్ వంటివి రాయాలి. ఆ తర్వాత బిందీ పెట్టాలి. అప్పుడు ఆ బిందీ ఎక్కువసేపు ఉంటుంది.

# ఈ టీ తాగితే షుగర్ కంట్రోల్ అవుతుందట..









చాలా మందికి ఉదయాన్నే టీ, కాఫీ తాగే అలవాటు ఉంటుంది. అయితే, ఈ టీల కంటే కొన్ని టీలు తాగడం వల్ల హెల్త్ చాలా బావుంటుంది. అదే బ్లాక్ టీ. మరి బ్లాక్ టీ తాగడం వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకోండి. రెగ్యులర్ టీ, కాఫీల బదులు ఈ టీ తాగితే షుగర్ కంట్రోల్ అవుతుందట.. టీ లేనిదే చాలా మందికి గడవదు. కానీ, ఉదయాన్నే తాగితే జీర్ణ సమస్యలు వంటివి వస్తాయి. మరి అలా కాకుండా టీ తాగినా ఎలాంటి సమస్యలు రావొద్దంటే హెల్దీ టీలకి షిఫ్ట్ అవ్వాల్సిందే. అందులో డార్క్ టీ కూడా ఒకటి. ఈ టీ తాగితే బ్లడ్ షుగర్, డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. పూర్తి వివరాలు తెలుసుకోండి. బ్లాక్ టీ.. బ్లాక్ టీ అనేది ఆక్సీకరణ చెందిన ఆకులతో తయారైన టీ. ఇది చైనాకి చెందిన ట్రీ. బ్లాక్ టీ ఆక్సీకరణ చేసిన టీ. గ్రీన్ అలా కాదు. దీనిని ఆక్సీకరణ కాని టీ. రెగ్యులర్‌గా ఈ టీ తాగితే ప్రీ డయాబెటిస్ వచ్చే ప్రమాదం 53 శాతం తక్కువగా ఉందని, అదే విధంగా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 47 శాతం తగ్గిందని పరిశోధకులు చెబుతున్నారు. దీనికి వయస్సు, లింగం, జాతి, బాడీమాస్ ఇండెక్స్ వంటి వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్నారు. అయితే, మీరు టీ తాగినప్పుడు అందులో చక్కెర, తేనె వంటి వంటి ఎలాంటి స్వీటెనర్స్ వాడొద్దు. పరిశోధనల్లో.. కొన్ని అధ్యయనాల్లో పాల్గొన్న 1,923 మందికి 436 మందికి డయాబెటిస్ ఉంది. 352 మందికి ప్రీడయాబెటిస్ ఉంది. 1, 135మందికి సాధారణ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఉన్నాయి. టీ తాగడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గినట్లుగా గుర్తించారు. షుగర్ తగ్గడం.. అధ్యయనాల ప్రకారం డార్క్ టీ తాగితే డయాబెటిస్ ప్రమాదం తగ్గడం, ఇన్సులిన్ నిరోధకత పెరగడం జరుగుతుంది. కాబట్టి, మీ రక్తంలో చక్కెర కంట్రోల్ అవుతుంది. రెండోది మీ మూత్రంలో గ్లూకోజ్ విసర్జనని పెంచుతుంది. దీంతో షుగర్ కంట్రోల్ అవుతుంది. రోజూ డార్క్ టీ.. రోజూ ఈ టీ తాగితే మాత్రమం సరిపోదు. మీరు మరి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రాసెస్డ్ ఫుడ్స్ తగ్గించుకోవాలి. వీటిలో కొవ్వు, చక్కెర, ఉప్పు ఎక్కువగా ఉంటాయి. అందుకే వాటిని తగ్గించి వాటి బదులు తాజా కూరగాయలు, పండ్లు తీసుకోండి. ఇందులో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కాంపౌండ్స్ ఎక్కువగా ఉండడంతో షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతుంది. నీరు ఎక్కువగా తాగాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతుంది.

# కొబ్బరినూనెతో..!

కొబ్బరి నూనెను కేశ సంరక్షణకు ఎక్కువగా వాడుతుంటాం. చాలా ప్రాంతాల్లో దీన్ని వంటకు కూడా వాడుతుంటారు. కొబ్బరినూనె మన డైట్?లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. కొబ్బరి నూనె మన నోటి పరిశుభ్రతను కాపాడుకోవడానికీ మీకు తెలుసా..? కొబ్బరి నూనెలో యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ నోటి ఆరోగ్యాన్ని కాపాడటానికి తోడ్పడతాయి. దంత క్షయాన్ని నివారించవచ్చు.. కొబ్బరి నూనె స్ట్రెప్టోకోకస్ మ్యూటాన్స్ వంటి నోటి బ్యాక్టీరియాను నాశనం చేయడానికి సహాయపడుతుంది. స్ట్రెప్టోకోకస్ మ్యూటాన్స్ దంత క్షయానికి, కావిటీస్‌కు ఇది ప్రధాన కారణం. నోటి దుర్వాసన తగ్గిస్తుంది.. కొబ్బరి నూనెలో లారిక్ యాసిడ్ ఉంటుంది, దీనిలో యాంటీమైక్రోబయల్ గుణాలు ఉంటాయి. ఈ సంతృప్త కొవ్వు హెలికోబాక్టర్ పైలోరీ, హెలిటోసిస్ (దుర్వాసన)కి దోహదపడే బ్యాక్టీరియా వృద్ధిని నిరోధించడానికి తోడ్పడుతుంది.చిగురువాపుకు చికిత్స చేస్తుంది..కొబ్బరి నూనె చిగుళ్ల వ్యాధి, చిగుళ్లలో మంట, చికాకు కలిగించే చిగుళ్ల వ్యాధికి చికిత్స చేస్తుంది. చిగుళ్ల వాపు కారణంగా, దంత నష్టం జరిగే అవకాశం ఉంది. టూత్ సెన్సిటివిటీని తగ్గిస్తుంది.. కొబ్బరి నూనెలోని ఫ్యాటీ యాసిడ్స్‌లో యాంటీమైక్రోబయ ల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇవి నోటిలోని బ్యాక్టీరియాను తొలగిస్తాయి, ఫలకం ఏర్పడకుండా నిరోధిస్తాయి. కొబ్బరి నూనె.. పళ్ల సెన్సిటివిటీని కూడా తగ్గిస్తుంది. కొబ్బరి నూనెను ఉపయోగించడం వల్ల చిగుళ్లు, దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి.

## నేడు థాయ్‌లాండ్ పర్యటనకు మోదీ

బ్యాంకాక్: ప్రధాని మోదీ గురువారం నుంచి రెండు రోజులపాటు థాయ్‌లాండ్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో సంప్రదింపులు జరపడంతో పాటు దక్షిణాసియా, ఆగ్నేయాసియా ప్రాంతాలకు చెందిన 7 దేశాల సమాగమం అయిన బంగాళాఖాత ప్రాంత బహుళ రంగ, సాంకేతిక, ఆర్థిక సహకార (బిమ్‌స్టెక్) సదస్సులో పాల్గొంటారు. థాయ్‌లాండ్‌లోని భారతీయ సంతతికి చెందిన ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలకనున్నారు. ఆ సాయంత్రం ఆయన బిమ్‌స్టెక్ సదస్సులో పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తోపాటు థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు. బ్యాంకాక్ పర్యటనలో భాగంగా మోదీ పదవ 'రామ'గా కూడా ప్రసిద్ధుడైన థాయ్ రాజు మహా వజిరలాంగ్‌కోమ్‌ను కలుస్తారు.

## ఔషధాల ధరల పెంపు సరికాదు.. రాష్ట్ర వ్యాప్త నిరసనలకు దీదీ పిలుపు




కోల్‌కతా: ఏప్రిల్ 1 నుంచి దేశీయంగా 900 రకాలకు పైగా ఔషధాల ధరల పెంపుపై తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మండిపడ్డారు. ఔషధాల ధరలు పెంచడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఈ నిర్ణయాన్ని నిరసిస్తూ బెంగాల్ వ్యాప్తంగా ఏప్రిల్ 4-5 తేదీల్లో ఆందోళనలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అత్యవసర ఔషధాల ధరలు పెంచితే సామాన్యులు వైద్య చికిత్సను ఎలా భరించగలరని ప్రశ్నించారు.

## వాట్సప్‌లో లింక్‌పై క్లిక్ చేసి.. రూ.2.27 కోట్లు పోగొట్టుకున్నాడు!

సోన్‌భద్ర: అధిక లాభాల ఆశచూపిస్తూ అమాయకుల్ని లక్ష్యంగా చేసుకొని సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. తాజాగా వాట్సప్‌లో పంపిన లింక్‌పై క్లిక్ చేసిన ఓ ఉద్యోగి నుంచి స్టాక్‌మార్కెట్ ట్రేడింగ్ పేరిట భారీ మోసానికి తెగబడ్డారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సోన్‌భద్రలో వెలుగుచూసిందీ ఘటన. నార్తన్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎన్‌సీఎల్)లో పనిచేస్తున్న యుగల్ కిశోర్ తివారీ అనే వ్యక్తి స్టాక్ మార్కెట్ ఇన్వెస్టిమెంట్ పేరిట రూ.2.27 కోట్లు నష్టపోయినట్లు సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తివారీకి జనవరి 13న వాట్సప్‌లో ఒక లింక్‌వచ్చింది. దానిపై క్లిక్ చేసి మోసపూరిత ట్రేడింగ్ అప్లికేషన్ యాప్ డౌన్‌లోడ్ చేయగా.. అతడికి రెండు డీమ్యాట్ ఖాతా నంబర్లు వచ్చాయి. స్టాక్ ట్రేడింగ్ నుంచి భారీ లాభాలు వస్తాయని హామీ ఇవ్వడంతో.. ఆ ఆపరేటర్ల మాటలు నమ్మిన తివారీ భారీగా పెట్టుబడి పెట్టాడు. మొత్తం 24 వేర్వేరు ట్రాన్సాక్షన్స్‌లో రూ.1.46 కోట్లుబీ ఆ తర్వాత అతడి మేనకోడలు ఖాతా నుంచి 10 ట్రాన్సాక్షన్లలో రూ.81లక్షలు బదిలీ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## రూ.15వేల వేతన జీవికి రూ.34 కోట్ల పన్ను నోటీసు

కేవలం రూ.15వేల జీతం సంపాదిస్తున్న ఓ పారిశుద్ధ్య కార్మికుడు ఆదాయ పన్ను విభాగం అధికారుల నుంచి వచ్చిన నోటీసు చూసి కంగుతిన్నాడు. రూ.34 కోట్ల పన్ను చెల్లించాలంటూ అందులో పేర్కొనడంతో షాక్‌కు గురయ్యాడు. దాంతో అతడు పోలీసులను ఆశ్రయించాడు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆగ్రాకు చెందిన కరణ్‌కుమార్ పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్నారు. అయితే అతడికి ఆదాయపు పన్ను విభాగం అధికారుల నుంచి నోటీసులు అందాయి. కానీ వాటిలో ఏముందో అతడికి అర్థం కాకపోవడంతో.. తోటివారి సహాయంతో విషయం తెలుసుకున్నారు. వారు చెప్పిన లెక్కలతో తీవ్ర ఆందోళనకు గురైన అతడు వెంటనే పోలీసులను ఆశ్రయించారు. "2019-2020లో కరణ్ రూ.34 కోట్ల ఆదాయాన్ని పొందారు. ఆ ఏడాదికి ఎలాంటి రిటర్న్స్ ఫైల్ చేయలేదు" అని అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. కానీ కరణ్ కుమార్ మాత్రం ఆగ్రాలోని ఖైర్‌లో ఉన్న ఎస్‌బీఐ బ్రాంచ్‌లో పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్నారు. తన జీతం రూ.15 వేలని వెల్లడించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

## విదేశీ విద్యార్థులపై అమెరికా ఏఐ నిఘా

క్యాంపస్ ఆందోళనల్లో క్రియాశీలంగా వ్యవహరించిన అమెరికాలోని విదేశీ విద్యార్థులకు అక్కడి విదేశాంగశాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. కేవలం ఆందోళనల్లో పాల్గొన్న వారినే కాకుండా అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన వారిని స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ ఈమెయిల్స్ పంపినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈనేపథ్యంలో ఓ కీలకమైన విషయం వెలుగులోకి వచ్చింది. హమాస్ అనుకూల ఉగ్రవాద గ్రూపులకు మద్దతిస్తున్న విదేశీ విద్యార్థులను గుర్తించడానికి.. వారిపై నిఘా పెట్టడానికి అమెరికా ప్రభుత్వం ఏఐ సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఉగ్రవాద అనుకూల పోస్టులు, స్టోరీలకు ఇన్‌స్టాలో లైక్ కొట్టినా దొరకబుచ్చుకునేలా ట్రంప్ యంత్రాంగం సాంకేతికతను వినియోగిస్తున్నట్లు పేర్కొన్నాయి.

## గాజాలో ఇజ్రాయెల్ పాగా!

జెరూసలెం: గాజాలో వీలైనంత ఎక్కువ భూభాగాన్ని తమ అధీనంలోకి తీసుకోవడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ముందుకు కదులుతోంది. ఆక్రమించిన ప్రాంతాలను భద్రతా జోన్లుగా మార్చి గాజాలో కొన్ని ప్రాంతాల్లో శాశ్వతంగా సైన్యాన్ని మోహరించే అవకాశాలను పరిశీలిస్తోంది. ఈ మేరకు భూతలదాడులను తీవ్రతరం చేసింది. గాజాలో కొత్త భద్రతా నడవాను ఏర్పాటు చేయనున్నట్లు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు బుధవారం ప్రకటించారు. దక్షిణ గాజాలోని రఫా, ఖాన్‌యూనిస్‌ల మధ్య ఈ నడవా ఉంటుందని తెలిపారు. "మేం క్రమంగా ఒత్తిడి పెంచుతున్నాం. దీంతో వారు బందీలను విడుదల చేయాల్సి ఉంటుంది. అందుకు నిరాకరిస్తే.. ఒత్తిడిని ఇంకా పెంచుతాం" అని నెతన్యాహు తెలిపారు. మరోవైపు ఇజ్రాయెల్ దాడుల్లో గడిచిన 24 గంటల్లో 40 మందికి పైగా పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయారు.

# వక్ఫ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**అనుకూలంగా 288... వ్యతిరేకంగా 232 ఓట్లు**

**14 గంటలకు పైగా సుదీర్ఘ సమావేశం**

**తెల్లవారుజాము వరకూ చర్చ**

**విమర్శలు, ప్రతి విమర్శలతో మార్మోగిన సభ**

**ప్రభుత్వంపై ఆరోపణలను తిప్పికొట్టిన రిజిజు, అమిత్ షా**

**మైనారిటీల హక్కులను హరిస్తున్నారని ప్రతిపక్షాల ధ్వజం**



దిల్లీ: సుదీర్ఘ సంవాదాల అనంతరం వక్ఫ్ (సవరణ) బిల్లు-2025కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. విపక్ష ఇండియా కూటమి, ఎంఐఎం తదితర పక్షాల ఆరోపణలను, విమర్శలను అధికార పక్షం గట్టిగా తిప్పికొట్టింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మైనారిటీ వ్యవహారాల మంత్రి రిజిజు దీటుగా జవాబిచ్చారు. అధికార, విపక్ష సభ్యుల వాద ప్రతివాదాలతో సభ ప్రతిధ్వనించింది. బుధవారం మధ్యాహ్నం నుంచి గురువారం తెల్లవారుజాము 2.15 గం.లు దాటే వరకూ చర్చ, ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. ఇటీవల కాలంలో ఇంత సుదీర్ఘ సమయం పాటు లోక్‌సభ భేటీ కొనసాగడం ఇదే ప్రథమం. బిల్లుకు ఎన్డీయే ప్రధాన భాగస్వామ్యపక్షాలైన తెదేపా, జేడీ(యు), శివసేన (శిందే), లోక్‌జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) మద్దతివ్వడంతో భాజపాలో ఉత్సాహం ఇనుమడించింది. మరోవైపు విపక్ష ఇండియా కూటమిలోని పార్టీలు ముక్తకంఠంతో బిల్లును వ్యతిరేకించాయి. తీవ్ర నిరసనను ప్రకటించిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తన చేతిలోని బిల్లు ప్రతిని చింపివేశారు. వైకాపా కూడా బిల్లుకు ప్రతికూలంగానే స్పందించింది. చర్చ, ఆమోదం కోసం వక్ఫ్ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది.

**పార్లమెంటు భూమినీ వక్ఫ్ ఆస్తే అంటారు!: రిజిజు**

విపక్షాల నిరసనల మధ్యే మధ్యాహ్నం 12 గంటల సమయంలో వక్ఫ్ బిల్లును ప్రవేశపెడుతూ కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంటు భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) విస్తృత మంతనాలు జరిపి బిల్లులో పలు మార్పులు చేసిందని తెలిపారు. ముస్లింల మత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని విస్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న వక్ఫ్ ఆస్తుల నిర్వహణను సమర్థంగా, పారదర్శంగా కొనసాగించటానికి యత్నిస్తున్నామని తెలిపారు. "దేశంలో రైల్వేలు, రక్షణ శాఖ తర్వాత భారీగా ఆస్తులుంది వక్ఫ్ బోర్డుల నియంత్రణలోనే. రైల్వేలు, రక్షణ శాఖ ఆస్తులు దేశానికి చెందుతాయి. స్వభావ రీత్యా వక్ఫ్ ఆస్తులు ప్రైవేటువే. పేద ముస్లింలకు వీటిని ఉపయోగించాలి. నిరుపేదల ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి" అని రిజిజు తెలిపారు. వక్ఫ్ బిల్లు పేరును...యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫీషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ బిల్లుగా (ఉమీద్-యుఎంఈఈడీ)గా వ్యవహరించనున్నట్లు చెప్పారు. దీంతో పాటు 'ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహరణ) బిల్లు-2024'ను కూడా లోక్‌సభలో చర్చ, ఆమోదం కోసం కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. సుదీర్ఘ చర్చ అనంతరం విపక్షాల విమర్శలకు సమాధానమిస్తూ... 'ప్రపంచంలో మైనారిటీలకు భారత్ కన్నా సురక్షితమైన దేశం మరొకటి లేద'ని తెలిపారు. తాను కూడా మైనారిటీ వర్గానికి చెందిన వాడినేనని పేర్కొన్నారు. వక్ఫ్ ట్రైబ్యునళ్ల వద్ద చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ బిల్లు చట్టరూపం దాల్చిన తర్వాత అవన్నీ సత్వరమే పరిష్కారమవుతాయని వివరించారు. అనంతరం విపక్ష సభ్యులు పట్టుపట్టడంతో సవరణలపై సభాపతి విడివిడిగా ఓటింగ్ నిర్వహించారు.

**చట్టాన్ని అందరూ పాటించాలి: హోంమంత్రి**

వక్ఫ్ బిల్లు ముస్లింలకు మేలు చేసేదే తప్ప కీడు చేయదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. బిల్లుకు వ్యతిరేకంగా మైనారిటీలను రెచ్చగొడుతున్న వారిని తీవ్రంగా హెచ్చరించారు. భారత ప్రభుత్వం, పార్లమెంటు తీసుకువస్తోన్న ఈ చట్టాన్ని అందరూ పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. వక్ఫ్ ఆస్తులను అడ్డుపెట్టుకుని కొందరు రూ.వందల కోట్లు అక్రమంగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ ఉన్నది నిరుపేద ముస్లింల కోసమే కానీ దొంగల కోసం కాదని చెప్పారు. బుజ్జగింపు రాజకీయాల్లో భాగంగా వక్ఫ్ చట్టానికి 2013లో అప్పటి యూపీఏ ప్రభుత్వం అన్యాయమైన సవరణలు చేసిందని విమర్శించారు. ఆ మార్పులు చేయకపోతే నేటి బిల్లు అవసరమయ్యేది కాదని పేర్కొన్నారు. అవినీతి కూపాలుగా మారిన వక్ఫ్ బోర్డుల్లో సమూల మార్పులు వస్తాయని భాజపా ఎంపీ అనురాగ్ ఠాకుర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వమే సర్వోన్నతం

### రాజ్యసభ ఛైర్మన్ ధన్‌ఖడ్ వ్యాఖ్య



దిల్లీ: ప్రభుత్వమే సర్వోన్నతమైనదని రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ బుధవారం పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో పాలన అనేది కార్యనిర్వాహక వ్యవస్థ ద్వారా మాత్రమే సాగుతుందని, న్యాయస్థానాల వల్ల కాదన్నారు. ఎందుకంటే ప్రభుత్వం పార్లమెంటుకు, దానిని ఎన్నుకున్న ప్రజలకు జవాబుదారీ అని వివరించారు. 'నీట్' కేంద్రీకరణపై గతంలో సుప్రీం కోర్టు తీర్పును కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రస్తావించిన సమయంలో రాజ్యసభ ఛైర్మన్ ఈ విధంగా స్పందించారు. రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో డీఎంకే సభ్యురాలు కనిమొళి ఎన్‌వీఎన్ సోమూ మాట్లాడుతూ.. జాతీయ అర్హత పరీక్ష 'నీట్'ను వికేంద్రీకరించాలని డిమాండు చేశారు. దీనిని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తోసిపుచ్చారు. గతంలో దీనిపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన ఆయన, కేంద్రీకృత విధానాన్ని న్యాయస్థానం కూడా సమర్థించిందన్నారు. ఈ క్రమంలోనే జోక్యం చేసుకున్న ఛైర్మన్.. ప్రజాస్వామ్యంలో పాలన కేవలం కార్యనిర్వాహక వ్యవస్థ ద్వారానే సాగుతుందన్నారు. ఎందుకంటే.. ఎగ్జిక్యూటివ్ అనేది పార్లమెంటుకు జవాబుదారీగా ఉంటుందన్న ఆయన.. ఇది ఇతర ఏజెన్సీల ద్వారా ఎలా కొనసాగుతుందని ప్రశ్నించారు.

# 'డోజ్' నుంచి వైదొలగనున్న మస్క్.. సన్నిహితులతో ట్రంప్




డోజ్‌కు సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి కీలక విషయం బయటకు వచ్చింది. ప్రభుత్వ సలహాదారుగా ఉన్న ఎలాన్ మస్క్ త్వరలోనే ఆ బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు సమాచారం. మే చివరి లేదా జూన్ మొదటి వారంలో మస్క్ ఆ బాధ్యతల నుంచి బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ముగ్గురు సన్నిహితులతో పాటు కేబినెట్‌కు డొనాల్డ్ ట్రంప్ చెప్పినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ విభాగానికి ఎలాన్ మస్క్‌ను సారథిగా నియమించారు. ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులు, శాఖల్లో వృథా ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా ఇది పని చేస్తుందని చెప్పిన ట్రంప్.. ఆ విధంగానే వివిధ శాఖల్లో వేలాది మంది ఉద్యోగులను తొలగించే ప్రక్రియను చేపట్టారు.

ఈ క్రమంలో మస్క్ తీరుపై తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి.

ట్రంప్ యంత్రాంగాన్ని ఎలాన్ మస్క్ వెనకుండి నడిపిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో డోజ్‌లో మస్క్ ఉద్యోగి కాదని, ఆయనకు ఎటువంటి నిర్ణయాధికారాలూ లేవని వైట్‌హౌస్ క్లారిటీ ఇచ్చింది. ట్రంప్ సలహాదారుడిగా మాత్రమే మస్క్ ఆ బాధ్యతలు చూస్తున్నారని వెల్లడించిన సంగతి తెలిసిందే.





## ఐదుగురి నుంచే మీ పార్టీ అధ్యక్షుడు వస్తారు.. మా పార్టీ అలా కాదు ..

వక్ఫ్ సవరణ బిల్లుపై బుధవారం లోక్‌సభలో జరుగుతోన్న చర్చలో భాగంగా సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, కేంద్రహోంమంత్రి అమిత్ షా వ్యంగ్యాస్త్రాలు గుప్పించుకున్నారు. భాజపా అధ్యక్ష ఎన్నిక గురించి అఖిలేశ్ సెటైర్ వేయగా.. అమిత్‌షా అంతే దీటుగా బదులిచ్చారు. ఇంతకీ ఏం జరిగిందంటే..?

వక్ఫ్ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా అఖిలేశ్ యాదవ్ మాట్లాడారు. "ప్రపంచంలో అతిపెద్ద పార్టీ తన అధ్యక్షుడిని ఎన్నుకోలేకపోతోంది" అని భాజపాను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. "అఖిలేశ్‌జీ నవ్వుతూ ఓ విషయం వెల్లడించారు. నేను కూడా నవ్వుతూనే సమాధానం ఇస్తాను. కొన్ని పార్టీల నాయకత్వం ఐదుమంది చేతుల్లో ఉంటుంది.దీంతో ఆ ఐదుగురి నుంచే అధ్యక్షుడిని నియమించుకుంటారు. కానీ మేం ఒక ప్రక్రియను పాటించాలి. 12 నుంచి 13 కోట్ల పార్టీ సభ్యుల నుంచి ఒకరిని ఎంపిక చేసుకోవాలి. అందుకు సమయం పడుతుంది. మీకు సమయం పట్టదు. ఎందుకంటే మరో 25 ఏళ్లు మీరే పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతారు. అందులో మార్పేమీ ఉండదు" అని అమిత్‌షా దీటుగా బదులిచ్చారు.

## ఛత్రపతి శివాజీ 100% సెక్యులర్ పాలకుడు: గడ్కరీ



దిల్లీ: ఛత్రపతి శివాజీ మహారాజ్ 100 శాతం సెక్యులర్ పాలకుడు అని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఎన్నో యుద్ధాల్లో ఆయన విజేతగా నిలిచినా.. ఒక్క మసీదును కూడా ధ్వంసం చేయలేదన్నారు. విశ్వాస్ పాటిల్ రాసిన 'ది వైల్డ్ వార్‌ఫ్రంట్' అనే పుస్తకం ఆంగ్ల అనువాద వెర్షన్‌ను దిల్లీలో కేంద్ర మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర వెలుపలి ప్రజలకు శివాజీ మహారాజ్ గురించి కొన్ని అపోహలు ఉన్నాయన్నారు. "శివాజీ మహారాజ్ ఒక ఆదర్శవంతమైన పాలకుడు. ఆదర్శనీయుడైన ఓ తండ్రి. ఆయన 100శాతం సెక్యులర్. ఎన్నో యుద్ధాలను గెలిచినా గానీ ఒక్క మసీదునూ ఆయన ధ్వంసం చేయలేదు. పెద్ద పెద్ద నేతలు కూడా కులం, మతం గురించి మాట్లాడుతుండటం దురదృష్టకరం. కులం, మతం గురించి ఎవరూ మాట్లాడొద్దు' అని గడ్కరీ అన్నారు.



# కొత్త సినిమా ప్రకటించిన నిహారిక

నిర్మాతగా ప్రేక్షకులకు విభిన్నమైన కథలను అందించాలనుకుంటున్నారు నటి నిహారిక. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ వేదికగా ఆమె ఇప్పటికే 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రాన్ని నిర్మించారు. నిర్మాతగా తొలి ప్రయత్నంలోనే విజయాన్ని అందుకున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా తన బ్యానర్‌లో రూపొందనున్న కొత్త సినిమా విశేషాలు పంచుకున్నారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రెండో ప్రాజెక్ట్‌గా ఇది సిద్ధం కానుంది. సంగీత్ శోభన్ హీరోగా ఈ సినిమా రూపొందనుంది. మానసా శర్మ దర్శకత్వం వహించనున్నారు. త్వరలో ఈ సినిమా షూట్ మొదలు కానుంది. ఇదే ఏడాదిలో దీనిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ టీమ్ ఫొటో షేర్ చేసింది. మరోవైపు, సంగీత్ హీరోగా నిహారిక నిర్మిస్తోన్న రెండో ప్రాజెక్ట్ ఇది. గతంలో వీరిద్దరి కాంబోలో 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' అనే వెబ్ సిరీస్ తెరకెక్కింది. మధ్య తరగతి కుటుంబం నేపథ్యంలో రూపొందిన ఈ సిరీస్ ప్రేక్షకులను ఆకట్టుకుంది.

# కృతి శెట్టి బాటలోనే శ్రీలీల పయనిస్తుందా..

ఇటీవలి కాలంలో హీరోయిన్స్‌కి లక్ అనేది ఎక్కువ రోజులు ఉండడం లేదు. రెండు మూడు వరుస హిట్స్‌తో గోల్డెన్ లెగ్‌గా పేరు తెచ్చుకున్న ఈ భామలు ఆ తర్వాత వరుస ఫ్లాపులు దక్కించుకొని కెరీర్ సందిగ్ధంలో పడేలా చేసుకుంటున్నారు. రకుల్,తమన్నా, పూజా హెగ్డే, కృతి శెట్టి వంటి వారు ఒకప్పుడు ఊపేశారు. కాని ఇప్పుడు వారికి అవకాశాలే కరువయ్యాయి. ఉప్పెన సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిన కృతి శెట్టి అదే జోరును కొనసాగిస్తూ హ్యాట్రిక్ హిట్ ను సొంతం చేసుకుంది. అందంతో పాటు అదృష్టం కూడా ఉందని అంతా అనుకున్నారు.

కానీ ఆ తరువాతనే కృతి శెట్టికి పరాజయాలు పలకరించాయి . గ్లామర్ విషయంలో వంకబెట్టవలసిన పనిలేదు. డాన్స్ విషయంలోను ఈ బ్యూటీ శభాష్ అనిపించుకుంది. ఇక ఈ ట్రెండ్ కి తగ్గట్టు యాక్టింగ్‌తో అదరగొడుతుంది. కానీ దురదృష్టం కొద్దీ ఆమెను ఫ్లాపులు పలకరించడంతో తెలుగులో అవకాశాలు తగ్గాయి. దాంతో తమిళ .. మలయాళ సినిమాలపై శ్రద్ధ పెట్టింది. ఇప్పుడు ఇదే రూట్లో శ్రీలీల పోతున్నట్టుగా కనిపిస్తుంది. తెలుగులో వరుస హిట్లతో అతి తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సంపాదించుకున్న శ్రీలీల బిజీ హీరోయిన్‌గా మారింది. అవకాశాలు పలకరిస్తూ ఉన్నా కూడా అవన్నీ కూడా బాక్సాఫీస్ దగ్గర తేలిపోతున్నాయి.

స్కంద, ఆదికేశవ, ఎక్స్?ట్రార్డినరీ మ్యాన్ ఇలా శ్రీలీల నటించిన అన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఆ తర్వాత వచ్చిన గుంటూరు కారం సినిమాతో ఓ హిట్ పడింది. కానీ ఈ సినిమా శ్రీలీలకు అంత ప్లస్ కాలేదు. పుష్ప 2లో కిస్సిక్ పాటతో కాస్త అలరించింది. ఇక ఇటీవల నితిన్ హీరోగా తెరకెక్కిన రాబిన్ హుడ్ సినిమాతో ఆడియన్స్ ముందుకు వచ్చింది. ఈ మూవీకి మిశ్రమ స్పందన వచ్చింది. ఈ మధ్య కాలంలో శ్రీలీలకి హిట్ అనేదే పడడం లేదు. ఇలానే చేసుకుంటూ పోతే కెరీర్‌లో పట్టుమని పది సినిమాలు కూడా చేయకుండానే ఫేడ్ అవుట్ కావల్సి వస్తుంది. ఇప్పటికైన శ్రీలీల జాగ్రత్త పడాలి. త్వరలో రవితేజతో కలిసి మాస్ జాతర అనే సినిమాతో ప్రేక్షకులని పలకరించనుంది. కార్తీక్ ఆర్యన్ సరసన డెబ్యూ చేస్తూ నటిస్తున్న బాలీవుడ్ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతోంది. దీని మీద అమ్మడికి చాలా ఆశలున్నాయి.



# బాలీవుడ్ స్టార్స్ ఎవరూ రజనీకాంత్‌లా ఉండలేరు: ముకేశ్ ఖన్నా



అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ఎంత సింపుల్‌గా ఉంటారో తెలిసిందే. తెరపై తప్ప మిగిలిన సమయాల్లో మేకప్ వేసుకోరు. తాజాగా ఈ విషయాన్నే బాలీవుడ్ నటుడు ముకేశ్ ఖన్నా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. రజనీ సింప్లిసిటీపై ప్రశంసలు కురిపించారు. "బాలీవుడ్‌లో ఉన్న ఎంతోమంది అగ్రహీరోల కంటే రజనీకాంత్ గొప్ప వ్యక్తి. పెద్ద హీరో అయినప్పటికీ ఎప్పుడూ స్టార్‌లా కాకుండా సింపుల్‌గా ఉంటారు. బయటకు వెళ్లినప్పుడు మేకప్ వేసుకోరు. కనీసం విగ్ కూడా పెట్టుకోరు. అభిమానులను కలవడానికి వచ్చినప్పుడు కూడా సెలబ్రిటీలా కాకుండా సామన్య వ్యక్తిలా వస్తారు. బాలీవుడ్ స్టార్స్ ఎవరూ ఈ విషయంలో రజనీకాంత్‌లా ఉండలేరు. ముంబయిలో వాళ్లు మేకప్ లేకుండా తిరగలేరు. ఆయన రియల్‌స్టార్. ఆయన్ని ఇప్పటివరకూ నేను వ్యక్తిగతంగా కలవలేదు" అని చెప్పారు.


# 'బ్లడ్ రోజస్'తో థ్రిల్ చేస్తాం!

రంజిత్‌రామ్, అప్సర రాణి జంటగా నటిస్తున్న చిత్రం 'బ్లడ్ రోజస్'. ఎం.జి.ఆర్ దర్శకత్వం వహిస్తున్నారు. హరీశ్.కె నిర్మాత. చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. బుధవారం చిత్రబృందం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించింది. అప్సర రాణి మాట్లాడుతూ "నా వ్యక్తిత్వానికీ, ఇందులోని పాత్రకీ చాలా వ్యత్యాసం ఉంటుంది. తెరపై కనిపించేది అప్సరనేనా అని ఆశ్చర్యపోయేలా ఉంటుంది ఆ పాత్ర. ఇందులోని ప్రతి పాత్ర ప్రేక్షకుల్ని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఈ సినిమాతో కచ్చితంగా అందరినీ థ్రిల్ చేస్తాం" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "ప్రేక్షకుల్ని థ్రిల్ చేసే చిత్రమిది. నేర నేపథ్యం, యాక్షన్ ఆకట్టుకుంటాయి. అప్సరరాణి తన అందంతోనూ, నటనతోనూ ప్రేక్షకుల్ని కట్టిపడేస్తుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ నిర్మాత మణికుమార్, ఫైట్‌మాసర్ నందు పాల్గొన్నారు.



# ఇప్పుడున్న సాంకేతికతతో ఆదిత్య 369 తీస్తే బాగుండు!

**"ఇప్పటికీ 'ఆదిత్య 369'లోని శ్రీకృష్ణదేవరాయలు పాత్రలో బాలకృష్ణను తప్ప మరొకరిని ఊహించుకోలేన"ని అంటున్నారు ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు. బాలకృష్ణ ప్రధాన పాత్రలో ఆయన తెరకెక్కించిన చిత్రమిది. టైమ్‌ట్రావెల్ కథతో రూపొందిన ఈ సినిమా 34ఏళ్ల తర్వాత శుక్రవారం రీరిలీజ్‌గా మరోసారి ప్రేక్షకుల్ని అలరించడానికి సిద్ధమైంది. ఈ సందర్భంగా దర్శకులు సింగీతం శ్రీనివాసరావు పంచుకున్న సంగతులు ఇవీ..**



'ఆదిత్య 369' సినిమాను ఇప్పుడున్న సాంకేతికతతో తీస్తే బాగుండు అనిపించిన క్షణాలు ఎన్నో ఉన్నాయి. చాలా మంది ఈ సినిమాను నేను బ్యాక్ టు ది ఫ్యూచర్ స్ఫూర్తితో తీశానని అంటారు. కానీ కాదు.. నేను కాలేజీ రోజుల్లో హెచ్.జి. వెల్స్ రచించిన నవల 'ది టైం మిషన్' చదివాను. అందులో సైన్స్ ఫిక్షన్, టైం ట్రావెల్ లాంటి అంశాలున్నాయి. అప్పుడే నాకు కూడా ఈ సబ్జెక్టుతో సినిమా తీయాలనే ఆలోచన వచ్చింది. ఆరోజుల్లో చాలా మందికి సైన్స్ ఫిక్షన్ అనే జానర్ గురించి తెలియదు. కానీ నా ఆలోచన నచ్చి ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, శివలెంక కృష్ణ ప్రసాద్ ఈ సినిమా కోసం ముందుకొచ్చారు".

"శ్రీకృష్ణదేవరాయల కాలంతో ఈ సినిమా తీద్దామని అనుకున్నప్పుడు.. నా మదిలో ఒకే ఒక్క వ్యక్తి మెదిలారు. ఆ కాలంలో రామారావు వేసిన శ్రీకృష్ణదేవరాయల పాత్రలో నేడు అంతే అద్భుతంగా రాణించాలంటే బాలకృష్ణకు మాత్రమే సాధ్యమవుతుందని మేం నిర్ణయించుకున్నాం. ఈ పాత్ర కోసం ఇంకెవ్వరినీ మేము అనుకోలేదు. అందుకే ఇప్పటికీ ఆ పాత్రలో బాలకృష్ణను తప్ప మరొకరిని ఊహించుకోలేను. కానీ హీరోయిన్‌గా మాత్రం ముందుగా విజయశాంతి అయితే బాగుంటుందని అనున్నాం. కానీ కాల్షీట్ల కారణంగా ఆమె ఇందులో భాగం కాలేకపోయారు. తర్వాత మోహినిని ఎంపిక చేశాం. సంగీత దర్శకుడు ఇళయరాజా కూడా కథ చెప్పిన వెంటనే సంతోషంగా ఇందులో పనిచేస్తానని ఒప్పుకున్నారు. ఈ సినిమాకు పి.సి.శ్రీరామ్, వి.ఎస్.ఆర్ స్వామి, కబీర్ లాల్ లాంటి అద్భుతమైన ముగ్గురు వ్యక్తులు ఛాయాగ్రాహకులుగా పనిచేయడం మరో విశేషం".

"టైమ్ మిషన్ అనేది కాంతి వేగంకు సంబంధించినది. కాంతి అంటే సూర్యుడు. అందుకని ఆదిత్య. అదే సమయంలో బోయింగ్ 737 విమానం గుర్తొచ్చింది.దీంతో ఈ సినిమాకు 'ఆదిత్య 369' అనే పేరును ఖరారు చేశాం. ఈ సినిమా సీక్వెల్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలుసు. స్క్రిప్ట్ కూడా సిద్ధం చేశాం. ఈ సీక్వెల్‌తో బాలకృష్ణ.. వాళ్ల అబ్బాయి మోక్షజ్ఞను తెరకు పరిచయం చేయాలని అనుకున్నారు. కానీ అది కుదర్లేదు. కానీ బాలకృష్ణ మాత్రం ఆలస్యమైనా సీక్వెల్ చేయాలని అంటుంటారు".



# అన్ని ప్రశ్నలకు సమాధానం!

ఈ ఏడాది మొత్తం వరుస సినిమాలతో బిజీబిజీగా గడపనున్నారు అగ్ర హీరో ఎన్టీఆర్. ఇప్పటికే తొలి హిందీ స్ట్రెయిట్ చిత్రం 'వార్-2' షూటింగ్‌ను పూర్తి చేసుకున్నారు. త్వరలో 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమా కోసం సిద్ధమవుతున్నారు. 'దేవర-2' సైతం ఈ ఏడాదిలోనే సెట్స్‌మీదకు వెళ్లనుంది. సోలో హీరోగా ఎన్టీఆర్ కెరీర్‌లోనే 'దేవర' బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. దీంతో సీక్వెల్‌పై అభిమానులు భారీ అంచనాలను పెట్టుకున్నారు. దర్శకుడు కొరటాల శివ ప్రస్తుతం ఈ స్క్రిప్ట్‌పై తన టీమ్‌తో పనిచేస్తున్నారు.ఇదిలావుండగా ఇటీవల 'దేవర' సినిమా జపాన్ రిలీజ్ నేపథ్యంలో అక్కడకు వెళ్లి అభిమానులను కలుసుకున్నారు ఎన్టీఆర్. స్థానిక మీడియాతో కూడా ముచ్చటించారు. ఈ నేపథ్యంలో 'దేవర-2' గురించి ఆయన ఇచ్చిన అప్‌డేట్ ఆసక్తికరంగా మారింది. ఈ సీక్వెల్‌లో వర పాత్ర గురించి ప్రేక్షకులు ఎక్కువగా తెలుసుకుంటారని, అసలు దేవరకు ఏమైంది అనే బ్యాక్‌స్టోరీకి సమాధానం కూడా సీక్వెల్‌నే ఉంటుందని, అనేక ప్రశ్నలకు సమాధానంగా రెండో భాగం నిలుస్తుందని ఎన్టీఆర్ పేర్కొన్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,